


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప
అన్నమయ్య

బుధవారం | 18 మార్చి 2026

పేజీలు 8


# సమస్యల పరిష్కారానికే ఇంటింటికి "తెలుగుదేశం"



-ప్రతి గడపకు అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

-చమర్తి ఇంటింటికి తెలుగుదేశం ప్రత్యేక కార్యక్రమం

-తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** ప్రజల కష్టాలను క్షేత్రస్థాయిలో నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకే "ఇంటింటికి తెలుగుదేశం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట పట్టణం, రాంనగర్ 7వ వార్డు నందు పర్యటిస్తూ ఎస్టీ కాలనీ,ట్యాంక్ వీధి, మెయిన్ రోడ్ తదితర ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని తక్షణమే సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు చమర్తి జగన్‌మోహన్‌రాజు జారీచేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకునేందుకే ఈ వినూత్న కార్యక్రమం అని,తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కూడా ప్రజల పక్షాన ఉంటుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.అంతకుముందు ప్రజలు చమర్తి దృష్టికి మురుగు కాలువలు,త్రాగునీటి సమస్యలను మిగతా 2లో



# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం




-జమ్మలమడుగు, పులివెందుల పోలీస్ సబ్-డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు ఎస్.పి దిశా నిర్దేశం

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని,. రోడ్డు భద్రత పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్.పీ నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో జమ్మలమడుగు, పులివెందుల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో వేరు వేరుగా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ గుర్తించిన బ్లాక్ స్పాట్స్‌లలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, అధిక వేగం, రాంగ్ రూట్ లో వెళ్లే వాహనాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన చట్టపరమైన కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. స్కూళ్ళు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల కలిగే మహిళలు, బాలికల మిగతా 2లో



# రైతన్న సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..




**వల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోటూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరై రైతులతో నేరుగా మమేకమయ్యారు, ఈకార్యక్రమంలో వ్యవసాయ సంయుక్త సంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారి కిరణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం రూపొందించిన పంచ సూత్రాలపై విస్తృత అవగాహన కల్పించారు, ముఖ్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సాహం, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు వంటి అంశాలపై అధికారులు రైతులకు స్పష్టంగా వివరించారు, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తే ఆదాయం పెరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు, కార్యక్రమంలో భాగంగా అధికారులు మిగతా 2లో



# నేటి నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** నేటి నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కానుందని ఆల్‌ఆఫ్‌యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, మహేష్ కుమార్ యదార్థుడు, రషీద్ తెలిపారు. మంగళవారం స్థానిక మునిసిపల్ పార్కువద్ద దివ్యాంగులతో సమావేశమై వారు మాట్లాడుతూ దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం మార్చి 18 నుండి ఈపథకం అధికారికంగా ప్రారంభం కానుందని, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా గుంటూరు పట్టణంలో దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణ పథకం ప్రారంభం కానుందని వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దివ్యంగుల సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమిప్రభుత్వం చారిత్రాత్మక ఈపథకానికి ప్రభుత్వం దివ్యాంగశక్తిగా నామకరణంచేసిందని,జిల్లా లోని దివ్యాంగుల అందరూ ఈ కొత్త బస్పాసులు పొందాలంటే 40% పైగా వైకల్యం ఉన్నవారికి వర్తింపు, సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, జిరాక్స్ తీసుకెళ్తే అన్ని ఆర్టీసీ బస్టాండ్ కౌంటర్లలో బస్‌పాస్ జారీ చేస్తారని వివరించారు.

# అందరు సహాయ సహకారాలు మరువలేను

**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** అందరి సహాయ సహకారాలతో కడప నగర మేయర్ గా మూడు నెలల కాలం పాటు తాను నగర అభివృద్ధికి కృషి చేశానని మేయర్ పాకా సురేష్ కుమార్ తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థలోని తన ఛాంబర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ మేయర్‌గా అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రానాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషా, సీఈసీ మెంబెర్ సురేష్ బాబు,ఎమ్మెల్సీ రామ చంద్ర రెడ్డి, ఎస్ ఇసి మెంబర్ మాసీమ బాబుకు నాతోటి కార్పొరేటర్లకు వైస్సార్సీపీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.మూడుసార్లు కార్పొరేటర్ గా పనిచేశాను అని ప్రతి ఒక్క సర్వసభ్య సమావేశాలలో ప్రజా సమస్యల మీద గొంతు ఎత్తి మాట్లాడుతానని తెలిసి వైస్సార్సీపీ నాయకులు పాలకవర్గ సభ్యులు నన్ను ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నుకోవడం జరిగిందని మిగతా 2లో





# మున్సిపాలిటీ పాలకవర్గ పదవీకాలం ముగింపు సమావేశం కోరం లేక రద్దు



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు మున్సిపాలిటీ పాలకవర్గ పదవీకాలం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. అయితే సమావేశానికి చైర్మన్‌తో పాటు కేవలం ముగ్గురు కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు. హాజరైన వారిలో 6వ వార్డు కౌన్సిలర్ మహబూబ్ బీ, 23వ వార్డు కౌన్సిలర్ గౌసియా, 3వ వార్డు కౌన్సిలర్ నారు సుధాకర్ ఉన్నారు. మరోవైపు, తెదేపా కౌన్సిలర్లు అందరూ సమావేశానికి గైర్హాజరయ్యారు. చైర్మన్‌కు మద్దతు తెలిపే ఇద్దరు సభ్యులు మినహా మిగిలిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కూడా హాజరు కాలేదు.దీంతో అజెండా ఆమోదానికి అవసరమైన కోరం లేకపోవడంతో సమావేశాన్ని కొనసాగించడం సాధ్యపడలేదు. అజెండాలో అధికారులు ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు ఆమోదం లభించలేదు.ఈ పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని మున్సిపల్ కమీషనర్ రంగస్వామి తెలిపారు.

# బోనాల వద్ద టిప్పర్ ప్రమాదం -డ్రైవర్ దుర్మరణం

## -టిప్పర్ కిందపడి ప్రాణాలు కోల్పోయిన దస్తగిరి



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని బోనాల గ్రామం సమీపంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. రైతుల తోటల వద్దకు మట్టి తోలుతున్న టిప్పర్లు టిప్పర్ వాహనాల మధ్య జరిగిన ప్రమాదంలో ఒక డ్రైవర్ ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే... ఒక టిప్పర్ మట్టిలోడుతో వెళ్లుతున్న సమయంలో, మరో టిప్పర్ డ్రైవర్ వెనుక బాగాన ఉండడంతో ఆ టిప్పర్ వెనక్కి రావడంతో ప్రమాదవశాత్తు డ్రైవర్ టైర్ల కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తి చింతల జూటూరు గ్రామానికి చెందిన దస్తగిరిగా గుర్తించారు. వెంటనే అతన్ని పులివెందుల గంగిరెడ్డి హాస్పిటల్ కు తరలించగా పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. అనంతరం అతన్ని హుటాహుటిన కడప రిమ్స్‌కు తీసుకెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# సమస్యల పరిష్కారానికే "ఇంటింటికి తెలుగుదేశం"

**(మొదటి పేజీ తరువాయి)** తీసుకురాగా, తక్షణమే సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీచేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజంపేటకు చెందిన పలువురు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# రైతన్న సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**గ్రామంలోని ప్రతి రైతు ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు, అలాగే ఏపీ ఏఐఎంఎస్ యాప్‌ను రైతుల మొబైల్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేయించి, అందులో లభించే సేవలు, సబ్సిడీలు, పథకాలు, పంటల సమాచారం వంటి అంశాలను ప్రత్యక్షంగా చూపించి వివరించారు, ఈ యాప్ ద్వారా రైతులు ప్రభుత్వ సేవలను సులభంగా పొందగలరని తెలియజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి గ్రామస్తులతో ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఇళ్ల వద్దకే వెళ్లి కూర్చొని సమస్యలు తెలుసుకున్నారు, గ్రామంలో తిరుగుతూ అవ్వ పెన్షన్ సకాలంలో వస్తుందా, చంద్రన్న పంపిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రతి కుటుంబాన్ని అడిగి తెలుసుకున్నారు, గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు, రైతుల సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు, గ్రామస్థులు కూడా ఎమ్మెల్యే తీరును ప్రశంసిస్తూ, తమ సమస్యలను వినిపించుకునే అవకాశం కల్పించరన్నారు, అలాగే గ్రామస్తులు వేసవికాలం మొదలైన సందర్భంగా త్రాగునీరు గ్రామంలో అందరికీ రావడానికి ఇబ్బందిగా ఉందని అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి తక్షణమే తగునీరు అందరికీ అందేలా చూడాలని దీనిపైన ప్రత్యేక చర్య తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు, వేసవికాలంలో ఎక్కడైనా కూడా ఇలాంటి సమస్యరాకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, అనంతరం గోటూరు గ్రామంలో పొన్నోలు లక్ష్మిరెడ్డి పార్టీ కోసం బాగా కష్టపడిన వ్యక్తి ఆరోగ్యం బాగాలేదని గ్రామ నాయకులు తెలపడంతో ఆయన వద్దకు వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే ఆరోగ్యం జాగ్రత్త అండగా ఉంటామని ధైర్యం చెప్పారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చల్లా సునీల్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ శ్రీవాణి, ఎస్సై శివ నాగిరెడ్డి, ఎంపీడీవో రఘురాం, డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్, వెటర్నరీ డాక్టర్ మారుతీ ప్రతాపరెడ్డి, వ్యవసాయ సహాయకుడు దొరబాబు, స్థానిక టిడిపి నాయకులు చల్లా రామ సుబ్బారెడ్డి, చల్లా శ్రీనివాసులురెడ్డి, చెరువు ప్రెసిడెంట్ చల్లా నాగచంద్రరెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, యర్రమాచు రామ సుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, జయ సుబ్బారెడ్డి, చిట్టిబాబు, సురేష్, ఫైర్ శివారెడ్డి, చంద్రారెడ్డి, కొప్పోలి సునీల్ కుమార్ రెడ్డి, మాధవరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఓబుల్ రెడ్డి, ఆకుల వెంకటసుబ్బయ్య, ఆకుల శ్రీనివాసులు, శివారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహ, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అందరు సహాయ సహకారాలు మరువలేను

**(మొదటి పేజీ తరువాయి)**పేర్కొన్నారు.తాను మేయర్ గా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి ప్రజా సంక్షేమం కొరకు ప్రజా సమస్యల పరిష్కరించే విధంగా కృషి చేశానని ఎక్కడైతే సమస్య ఉందో వెంటనే సమస్యను పరిష్కరించేందుకు మార్నింగ్ విసిట్ ప్రోగ్రాం డిజైన్ చేసి ప్రజల్లోకి వెళ్లడం జరిగిందని అన్నారు.మార్నింగ్ విజిట్‌లో భాగంగా నెహ్రూ పార్క్‌ను 75 లక్షల రూపాయలు సాధారణ నిధులలో రేనోవేషన్ పనులు ప్రారంభించడం అలాగే రాజంపేట బైపాస్ లో వైఎస్ఆర్ సర్కిల్ నందు పార్కు అభివృద్ధి చేయడము నేషనల్ హైవే పైన ప్యాచ్ వర్కును పూర్తి చేసి 20 కోట్లతో కొత్త రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు.ప్రకాష్ నగర్‌లో పెండింగ్‌లో ఉన్న పెద్ద కాలువ ను 15వ ఫైనాన్స్ నిధులలో 70 లక్షల రూపాయలతో ఎస్టిమేషన్లు ప్రిపేర్ చేసి టెండర్లకు పిలవడం జరిగిందని తెలిపారు. ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ నుండి దేవుని కడుపుకు వెళ్లే రోడ్డు 20 శాతం పనులు పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేసి వెళ్లగా అక్కడ ఉన్నటువంటి రోడ్డు పూర్తి నిర్మాణం కోసం దాదాపుగా 15వ ఫైనాన్స్ 70 లక్షల రూపాయలు శాంక్షన్ చేసి టెండర్ల ప్రక్రియకు కూడా పూర్తి చేయడం జరిగిందని అలాగే సాగర్ కాలనీ నందు ఒకటిన్నర ఎకరాస్థలం అన్యక్రాంతం కాకూడదని పార్కు ను ఏర్పాటు చేశామన్నారు.అంతేకాకుండా ప్రభుత్వం నుండి కడప నగరపాలక సంస్థకు స్టాంప్ డ్యూటీ ద్వారా 54 కోట్లు అమృత్ స్కీంకు సంబంధించి పెండింగ్లో ఉన్నటువంటి 17 కోట్ల రూపాయలు రిలీజ్ చేయమని ప్రభుత్వానికి లేఖలు రాయడం జరిగింది అలాగే బిల్డింగ్ అప్లికేషన్ ఫీజులకు సంబంధించిన డబ్బులు 24 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి రిలీజ్ చేయమని ప్రభుత్వానికి లేఖలు పంపించడం జరిగిందని అలాగే ప్రభుత్వ రంగ సంస్థల నుంచి మొండి బకాయిలు అయినటువంటి 76 కోట్లు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు లేఖల ద్వారా సిడిఎంఎ పంపించడం జరిగిందన్నారు. గత కొన్ని రోజులుగా ప్రభుత్వానికి లేఖలు ద్వారా కలప నగరపాల సంస్థకు రావలసిన పెండింగ్ బకాయిలు రియంబర్స్మెంట్ చేయమని కోరగా ఎటువంటి సమాధానం రాలేదని హైకోర్టులో పిల్ వేయడం జరిగింది కడప నగరపాలక సంస్థ ఆర్థికంగా కష్టాలలో ఉందని కార్పొరేషన్ రావాల్సిన నిధులు విడుదల చేపించి కాపాడుకోవాల్సిన బాధ్యత ఖచ్చితంగా మన అందరిదీ కాబట్టి వెంటనే నిధులు విడుదల చేయాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. రాబోవు కాలంలో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతిపక్ష హోదాలో పోరాటం చేసి కడప నగరపాలక సంస్థకు రావలసిన నిధులు రాబట్టేందుకు కృషి చేస్తామని మేయర్ తెలియజేశారు.ఈ మూడు నెలలు దిగ్విజయంగా పరిపాలన చేయడానికి సహకరించిన పాలకవర్గ సభ్యులకు, పత్రిక విలేకరులకు, పెద్దలకు నాయకులకు మేయర్ పాక సురేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం

**(మొదటి పేజీ తరువాయి)**వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను వాస్తవాలను నిర్ధారించుకుని నిర్ణీత వ్యవధిలోగా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, దాడులు ఉధృతం చేయాలని ఆదేశించారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి గస్తీని పెంచడంతో పాటు గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. దొంగతనాల నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని, వివిధ రకాలైన, వివిధ ప్రాంతాలలో జరిగే దొంగతనాలను మ్యాపింగ్ చేసి సదరు ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేయాలన్నారు.సమీక్షా సమావేశాల్లో పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, జమ్మలమడుగు, పులివెందుల సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# కౌమారదశలో గర్భధారణ సమస్యలపై అవగాహన

**కమలాపురం మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ కమలాపురం ప్రాజెక్టు పరిధిలో కమలాపురం మండలము నందు శ్రీ శక్తి భవనంలో కౌమరా దశలో గర్భధారణ కారణాలు మరియు దృష్టిబాల గురించి సిడిపిఓ ఎం శ్రీలత అధ్యక్షత న ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఓ ఎం శ్రీలత మాట్లాడుతూ లైంగిక అవగాహన లోపం, బాల్య వివాహాలు, పాఠశాల మానివేత,పేదరికం,మరియు సామాజిక అసమానతలు, తల్లిదండ్రుల పరివేక్షణ లోపాలు, మోసపూరిత సంబంధాలపై అనేక కారణాలు ఉన్నాయని, దుష్ట భావాలకు లోను కాకుండా మన బాధ్యతలు బాల్య వివాహాలను నిర్మూలించాలని, లైంగిక వేధింపులు, బాలికల విద్య కొనసాగింపు, తల్లిదండ్రుల పర్యవేక్షణ మొదలగు బాధ్యతలు ఉన్నాయి. వాటిని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు పర్యవేక్షణలో క్షేత్రస్థాయి సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, సుహాసిని, డిప్యూటీ తాసిల్దారు, అహల్య, సిహెచ్ఓ,జయలక్ష్మి, వెలుగు ఏపీఎం, గంగాధర్, అంగన్వాడి సూపర్వైజర్లు, ఎస్సై విద్యాసాగర్ రావు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లో పాల్గొన్నారు.





## అరటికీ ఈతాకులే శ్రీరామరక్ష

**పులివెందుల మేజర్ న్యూస్:** రైతులు తమ పండించే పంటలను కాపాడుకునేందుకు వినూత్న ప్రయోగాలు చేస్తుంటారు. అందులో భాగంగా పులివెందుల మండల పరిధిలోని కొత్తపల్లి ఎర్రబెల్లి మల్లికార్జునపురం గ్రామాలలో రైతులు అరటిని సాగు చేసినప్పుడు పిలకలను కాపాడుకునేందుకు ఈతాకులనే శ్రీరామరక్షగా వాడుతారు. అరటి పిలకలు నాటినప్పుడు అడవి జంతువుల బారి నుండి కాపాడుకునేందుకు ఈతాకులను కదిరి హిందూపురం పెనుగొండ ధర్మవరం ప్రాంతాల నుంచి ఈతకొమ్మ రెండు రూపాయలు చొప్పున కొనుగోలు చేసి అరటి పిలకల చుట్టూ రక్షణగా ఈత కొమ్మలను ఇలా నాటడం జరుగుతుంది

## పాఠశాలకు అవసరమైన సదుపాయాలను నమోదు చేయాలి

**- సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ నున్నా అనురాధ**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జిల్లాలోని పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం తీసుకురానున్న 'బడి కోసం డోనర్ యాప్'కు సంబంధించిన వివరాల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ నున్నా అనూరాధ తెలిపారు.మంగళవారం స్థానిక సమగ్ర శిక్షా కార్యాలయంలో 30 మండలాల మండల విద్యాశాఖాధికారులు-2 లతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ఏపీసీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు సులభంగా విరాళాలు అందించే ఉద్దేశ్యంతో పాఠశాల విద్యాశాఖ డోనర్ యాప్‌ను తీసుకురానుందని తెలిపారు.ఇప్పటి వరకు ప్రధానోపాధ్యాయులకు సూచించిన 118 రకాల అంశాలను 82 కాంపోనెంట్లుగా కుదించినట్లు తెలిపారు.ప్రతి పాఠశాలలో అవసరమైన సదుపాయాలపై సమగ్ర విశ్లేషణ చేసి,అవసరమైన అన్ని వివరాలను ప్రధానోపాధ్యాయులు నమోదు చేశారో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు.82 అంశాల వారీగా నూతన రేట్లతో అంచనాలను మండల విద్యాశాఖాధికారులు రెండు రోజుల్లోపు ఖరారు చేయాలని ఆదేశించారు.అలాగే పాఠశాలలకు సరఫరా చేసిన ఆర్ఓ ప్లాంట్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో వివరాలు అందజేయాలన్నారు.వారం రోజుల్లో ఈ యాప్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నందు రెండు రోజుల్లోపు వివరాల పరిశీలన పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ బాబు,సీఎంఓ కరుణాకర్,ఎంఈఓ రాజగోపాల్,జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

## సాదు సత్రం ముందు మొదలైన నిర్మాణ పనులు

**-నిలిపేసిన దేవదాయ శాఖ అధికారులు**

**-మరోసారి నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేయిస్తా**

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** నేను తిట్టినట్టు యాక్టింగ్ చేస్తా నువ్వు కొట్టినట్టు యాక్టింగ్ చెయ్ అన్నట్లుంది  దేవాదాయ శాఖ అధికారుల పనితీరు. దేవాదాయ శాఖ ఆధీనంలోని సాధు సత్రం నందు గదుల నిర్మాణం చేపడుతుండగా మంగళవారం అధికారులు నిలుపుదల చేశారు. సాదు సత్రం నిర్మాణాలపై పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో కథనాలు  రావడంతో సింగరాయ స్వామి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామలింగారెడ్డి  స్పందించారు కోట్ల రూపాయల విలువైన ఆ స్థలం ఎలాగైనా కాజేయాలని కొంచెం కొంచెంగా నిర్మాణాలు చేపడుతూ ఉంటారు పనులు  ఆపమన్నప్పుడు ఆపినట్లు నటిస్తూ కొంతవరకు పనులను పూర్తి చేశారు. సత్రం దేవాదాయ శాఖ అయితే వీళ్ళు ఎందుకు నిర్మాణాలు చేపడుతున్నారు దేవాదాయ శాఖ అధికారులు కేసులు పెట్టకుండాఎందుకు ఊరకున్నట్లు ఆస్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినది అయితే దేవాదాయశాఖ అధికారులు ఎందుకు జోక్యం చేసుకుంటున్నారు. తేలాల్సి ఉంది. సత్రం ముందు భాగంలో జరుగుతున్న నిర్మాణాలపై ఈవో రామలింగారెడ్డిని వివరణ కోరగా ఆ సత్రం మొత్తం దేవాదాయ శాఖకు సంబంధించిందని ప్రైవేట్ వ్యక్తులకు ఎలాంటి సంబంధం లేదని మరోసారి అందులో వేలు పెడితే కేసులు నమోదు చేయిస్తానని అక్కడ పనిచేస్తున్న పాఠశాలను నోటీసులు ఇచ్చి తొలగిస్తామన్నారు. ఇందులో అధికార ప్రతిపక్ష నాయకులకు లక్షల్లో ముట్టినందువల్లే ఎవరు మాట్లాడడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# పోష్ చట్టం, కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం





**కడప రిమ్స్ మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న 20 రోజుల కార్యక్రమాల్లో భాగంగా కడప ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో పోష్ చట్టం మరియు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి శ్రీమతి పి. రమాదేవి ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో న్యాయవాది ఉమా దేవి మాట్లాడుతూ, నేటి సమాజంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ విలువలు తగ్గుతున్నాయని తెలిపారు. మహిళలు, పురుషులు ఇద్దరూ చెడు ఆలోచనల కారణంగా తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా చట్టాలు, పోష్ చట్టం, అలాగే పోక్సో చట్టం-2012 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే కౌన్సిలర్ సునీత మాట్లాడుతూ, కెరియర్ గైడెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. 181 మహిళ హెల్ప్‌లైన్, 112 అత్యవసర సేవలు, 100 పోలీస్ హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ వంటి సేవల గురించి వివరించారు. ప్రీ-మ్యారిటల్ కౌన్సిలింగ్ అవసరాన్ని కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శశికళ, సిబ్బంది భవిత రాణి, శివ కుమారి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో ప్రతి ఎకరాకు డ్రిప్ పరికరాలు

**-ఏపీయంఐపి ఏపిడి యం.మురళి మోహన్ రెడ్డి**

**-దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు డ్రిప్ పరికరాలు అందజేస్తాం**

**- రైతులకు సబ్సిడీ ద్వారా ఆటోమేషన్ పరికరాలు....**







**వేముల మేజర్ న్యూస్:** ఉద్యాన రైతులకు బిందు సేద్యం ఒక వరమని, దీనిని ప్రతి రైతు వినియోగించుకొని లబ్ది పొందాలని, కాలానుగుణం గా ఇప్పుడు రైతులకు సబ్సిడీ ద్వారా ఆటోమేషన్ పరికరాలు అందిస్తున్నాము అని కడప జిల్లా ఏపీయంఐపి ఏపిడి యం.మురళి మోహన్ రెడ్డి అన్నారు.రైతు సోదరులు డ్రిప్ పరికరాల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఏపి యం ఐ పి కడప జిల్లా ఏ పిడి యం.మురళి మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం ఉదయం పులివెందుల నియోజకవర్గం వేముల మండలం,వేంపల్లి మండలం లో డ్రిప్ పరికరాలు అమర్చిన తోటలను ఏపి యం ఐ పి కడప ఏ.పి.డి యం.మురళి మోహన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏపి యం ఐ పి కడప ఏపిడి యం.మురళి మోహన్ రెడ్డి డ్రిప్ పరికరాలు అమర్చిన తోటలను సందర్శించారు,డ్రిప్ పరికరాలపై రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.బిందు సేద్యం వల్ల భూగర్భ జలాల పరిరక్షణతోపాటు విద్యుత్ వినియోగం, సాగు ఖర్చులో ఆదా అవుతుందని, రైతుకు రాబడి అధికంగా వస్తుందని తెలిపారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం ఉన్న వారెవరైనా ఈ పథకం కింద సూక్ష్మనీటి సేద్య పరికరాలు పొందుటకు అర్హులని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు డ్రిప్ పరికరలను అందిస్తుందని, ఇప్పటికే అన్ని గ్రామాల్లో డ్రిప్, స్ప్రింక్లర్స్ ను అందిస్తున్నామన్నారు, దరఖాస్తు చేసుకున్నటు వంటి రైతులకు వెంటనే డ్రిప్ పరికరాలు అందిస్తామని, ప్రతి ఒక్కరు డ్రిప్ పరికరాలతో వ్యవసాయం చేయడం లాభదాయకం అని వారు అన్నారు,ఇరిగేషన్ అనేది రూట్ జోన్ ల్లో పంటలకు నీటిని మరియు పోషకాలను అనువర్తించే సమర్థవంతమైన విధానం డ్రిప్ పద్దతి అని,డ్రిప్ వాడకం వల్లనీటి నష్టాలను కనిష్టం చేయడం ద్వారా 50% వరకు సాగు నీటిని ఆదా చేస్తుంది అని,అలాగే విద్యుత్ వినియోగాన్ని ఆదా చేయడం జరుగుతుంది అని,నాణ్యమైన అభివృద్ధితోపాటు దిగుబడిలో 30% కంటే ఎక్కువ పెరుగుదల వస్తుంది అని,పొలంలో తయారు చేయడం, ఇరిగేషన్, కలుపు తీయడం మరియు ఎరువుల దరఖాస్తు సమయంలో 70% వరకు లేబర్ ఛార్జీలను ఆదా చేయడం జరుగుతుంది అని,50% తగ్గించిన ఎరువులపై ఖర్చు మరియు ఎరువులను డ్రిప్ సిస్టమ్ ద్వారా సమర్ధవంతంగా వినియోగించుకో వచ్చు అని,డ్రిప్ ద్వారా నీటి పారుదల కొరకు సెలైన్ నీటిని ఉపయోగించే అవకాశం ఉంది అని,వాతావరణ తేమ తక్కువగా ఉండటం వల్ల చీడపీడల దాడి తక్కువగా ఉంటుంది అని,డ్రిప్ ఇరిగేషన్ అమలు చేయడం ద్వారా సాగు మొత్తం ఖర్చు 40% వరకు ఆధా అవుతుంది అని వారు అన్నారు, డ్రిప్ పద్దతిలో అరటి పంట లో అధిక దిగుబడి సాధించ వచ్చు అని, అరటిలో అధిక వర్షాల వలన సిగటోగ ఆకు మచ్చ తెగులు వస్తుందని సరైన యాజమాన్య పద్ధతులు పాటించి నివారించుకోవాలి అని తెలియజేశారు.  మందులు పిచికారి చేసిన తర్వాత మాత్రమే కత్తిరించి తీసివేయడం మంచిదన్నారు. ప్రారంభదశలో ఉన్నప్పుడు కార్బండిజమ్ మాంకోజెబ్ లేదా షాప్ మినరల్ ఆయిల్ వంటివి కలుపుకొని పంట ఆకులు తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు అలాగే పలు అంశాలపై అవగాహన కల్పించారు.అంతే కాకుండా అవసరం ఉన్న ప్రతి రైతుకు ఆటోమేషన్ పరికరాలు అందిస్తున్నాము అని, ఆటోమేషన్ కావలసిన రైతులు ఆర్ ఎస్‌కేవద్ద నమోదు చేసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ తప్పకుండా రైతుభరోసా కేంద్రంవద్ద డ్రిప్ పరికరాల కోసం, ఆటోమేషన్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించరు. రైతులకు 10 ఎకరాల వరకు 90% సబ్సిడీ వస్తుంది అని,అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు 5 ఎకరాల వరకు ఉచితం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటు అధికారులు కడప జిల్లా మేఘ కంపెనీ డిసిఓ చల్లా సునీల్‌కుమార్, కంపెనీ ప్రతినిధులు రాజశేఖర్, వివిధ కంపెనీల ప్రతినిధులు, సిబ్బంది రైతులు ఉన్నారు.

## జోగి సుబ్బరాయుడు మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు శాంతినగర్ నందు మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు  బాబాయ్ జోగి సుబ్బరాయుడు ఆకస్మాత్తుగా మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన లివైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, నరసారెడ్డి, పాల్గొన్నారు.



**ప్రకటన**

**లింకు డాక్యుమెంట్లు పోయినవి**

**లింకు డాక్యుమెంట్ నెంబర్లు 1123/1994, 3228/1994, 3421/1998, జాతి కీర్తి లక్ష్మమ్మ, భర్త జాతి కీర్తి కొండప్ప. డోర్ నెంబర్ 7/165, సి. కొత్తపల్లె (గ్రామం), వల్లూరు మండలంకు చెందిన వారివి వల్లూరు బస్‌స్టాప్ వద్ద లింకు డాక్యుమెంట్లు పోయినవి. ఎవరికైనా దొరికి ఉంటే ఈ క్రింది నెంబర్‌కు తెలపగలరు. సెల్ నెంబర్ : 9948472858**

సూర్య
www.suryaa.com
బుధవారం
18 మార్చి 2026

# మంత్రి నారా లోకేష్‌ని కలిసిన చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రైతులకు అవసరమైన కనీస వసతుల కల్పనపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. మార్కెట్ యార్డును ఆధునీకరించి రైతులకు మేలు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా కోరారు.దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగాస్పందిస్తూ, పులివెందుల మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లు పాల్గొన్నారు.

# వైవియూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలపై అవగాహన

### వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త



**కడప మేజర్‌న్యూస్** : కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ఉన్న యోగి వేమన యూనివర్సిటీ నీ వైస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకులు సందర్శించి అక్కడ ఉన్న విద్యార్థి నాయకులతో నూతన కమిటీ ఏర్పాటు కు సిద్ధం అవ్వాలని విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త సూచించడం జరిగిందన్నారు. మంగళవారం సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో ఉన్నసమస్యలనుఅడిగి తెలుసుకోడం జరిగింది. ఈ కార్యక్రమం లో కమలాపురం నియోజకవర్గం విద్యార్థి విభాగం నాయకులు గుమ్మల సాయి కుమార్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, యూనివర్సిటీ నాయకులు హరి, శరణ్య,మహేష్, పాల్గొనడం జరిగింది.

# డ్వాక్రా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలంస్థానిక శ్రీ శక్తిభవన్‌లో డ్వాక్రా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు కార్యక్రమాన్ని చేపట్టిన వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు డ్వాక్రా సంఘాలకు 20లక్షల రూపాయలువరకు రుణాలుమంజూరుచేయడం జరుగుతుందని ఆసక్తి ఉన్నమహిళలకు నారీశక్తి శ్రీ నిధిరుణాలుమంజూరు చేస్తారని తెలిపారు రుణాలుమంజూరైన సభ్యులుతప్పకుండా జీవనోపాధ్యాయ ఏర్పాటు చేసుకొని పాడిపశువులు గాని మేకలు గొర్రెలు ఆవులు ఇన్సూరెన్స్ చేసే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో సిసినాగేశ్వరిహరిగంగరాజు ఇన్సూరెన్స్ అప్రైజర్ తదితరులు పాల్గొన్నారు

# పోరుమామిళ్ల పోస్ట్ ఆఫీస్‌లో చోరీ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పోస్ట్ ఆఫీసులో దాదాపు 2,87,000/- రూపాయలను తలుపులు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు.ఉదయం సిబ్బంది పోస్ట్ ఆఫీస్ కు వచ్చి చూడగా తలుపులు పగలగొట్టి ఉండడంతో అధికారులు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ పాలటెక్నిక్ కాలేజ్‌లో "పోలీస్ కళా-జాగృతి బృందం" నాటక ప్రదర్శన

- ఓయువతా,మేలుకో నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు, అవగాహన
- యువత డ్రగ్స్ కు దూరంగా ఉండండి- సీఐ మోహన్,



**కమలాపురం మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం "ప్రభుత్వ పాలటెక్నిక్ కాలేజ్, నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ టీమ్ చే 'ఓయువతా... మేలుకో" నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిఐ, మోహన్ మాట్లాడుతూ నేటిసమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసితెలియజేయాలన్నారు.నార్కోటిక్‌సిఐ గోవిందరెడ్డి మాట్లాడుతూమీతల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని హితువు పలికారు. మత్తు పదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్, అధికారి మధు మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. అలాగేఈగల్‌టీం,అయూబ్‌ఖాన్, గురు శేఖర్, దాదాస్ డి-అడిక్షన్ సెంటర్ టీం రంగస్వామి మాట్లాడుతూ యువతా మేలుకో- మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు- జీవితం ముద్దు, మత్తుపదార్థాలకుదూరంగాఉందాం-భవిష్యత్తును కాపాడుకుందాం అనినినాదాలుచేయించారు. పోలీసు కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యా ర్థులను విశేషంగా అలరించింది. ఈకార్యక్రమంలోఎస్‌బిపి సి,బృంద సభ్యులు సుశీల,మేషక్, ఉదయ్, మధు, కరుణాకర్, కళాశాలలెక్చరర్లు, సిబ్బందివిద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రముఖ రాజకీయ విశ్లేషకునితో వేణుగోపాల్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, సీనియర్ న్యాయవాది జీవిరెడ్డిని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి కలిశారు. మంగళవారం హైదరాబాద్ లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సామాజిక, రాజకీయ అంశాలపై చర్చించారు. అలాగే భవిష్యత్‌లో రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడారు. అనంతరం జీవి రెడ్డికీ తన స్నేహ మిత్రులతో కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవిప్రకాష్ రెడ్డి, రాజశేఖరరెడ్డి, సురేంద్ర, శ్యాంబాబు, సుబ్బు పాల్గొన్నారు.

# రాచమల్లు సహకారంతోనే తనకు చైర్మన్ పదవి

### మున్సిపల్ చైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సహకారంతోనే తాను గత 5 సంవత్సరాల పాటు ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ పదవి నిర్వహించగలిగానని మున్సిపల్ చైర్మన్ భీముని పల్లె లక్ష్మీదేవి నాగరాజు స్పష్టం చేశారు. మంగళవారం ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో వున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, వైసీపీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు పూలమాల వేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తనకు చైర్మన్ పదవి అందించిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి,సహకరించినవైసీపీకౌన్సిలర్లకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పదవీ కాలంలో మూడు సంవత్సరాల పాటు తాము అధికారంలో వుండి ప్రొద్దుటూరును అభివృద్ధి పథంలో నడిపామన్నారు. అమృత్ పథకం, మైదుకూరు రోడ్డు స్మార్ట్ స్ట్రీట్ గా అభివృద్ధి, ప్రభుత్వాసుపత్రి వద్ద రోడ్డు విస్తరణ, సెంటర్ లైటింగ్, నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణంప్రారంభం,నూతనఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం ప్రారంభం, అన్ని వార్డులలో సిసి రోడ్ల నిర్మాణం చేసిన ఘనత తమ కౌన్సిల్ కే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఈ 2 సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని స్పష్టం చేశారు. తాము అభివృద్ధి చేయాలన్నా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సహకరించడం లేదని విమర్శించారు. భవిష్యత్తులో ప్రజల సహకారంతో తిరిగి రాష్ట్రంలో వైసీపీ పాలన, ప్రొద్దుటూరులో మున్సిపల్ కౌన్సిల్ ఇప్పటి లాగే మెజారిటీతో తాము అధికారంలోకి వస్తే ప్రొద్దుటూరును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని వివరించారు.

# రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం

### - టిడిపి క్లస్టర్ ఇంఛార్జీ మహమ్మద్

**వేంపల్లె మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని టిడిపి క్లస్టర్ ఇంఛార్జీ మహమ్మద్ అన్నారు. మంగళవారం స్థానిక 7వ సచివాలయ పరిధిలో అన్నదాత సుఖిభవ పథకానికి సంబంధించి కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే కూటమి ప్రభుత్వంలో రైతులకు లబ్ధిపై అవగాహన కల్పించారు. అన్నదాతలకు ఆర్థికసాయం అందించేందుకుఅన్నదాతసుఖిభవ పథకాన్నిఅమలుచేస్తున్నట్లు తెలిపారు. ఏపి సిఎంచంద్రబాబు ఒకవిజనరీ కలిగిన నేత అని, ఆయన సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమపాలనకొనసాగుతుందని వెల్లడించారు. టిడిపి నేతలు ఎద్దుల రాము, ఫయాజ్, గండికోటశివ, రమణ, మాజీ ఆర్మీ శివ, ఇస్మాయిల్, ప్రసాద్, భరత్, గంగాధర్, రమేష్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.



# ఎలినో ప్రభావంతో వర్షపాతం తగ్గొచ్చు



- అరుగడి పంటలపై రైతులు ముగ్గు చూపాలి
- మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్** : ఎలినో ప్రభావంతో వర్షపాతం తగ్గొచ్చు అని కావున వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతులు ఆరుదలి పంటలు సాగు చేసుకోవాలని మండలవ్యవసాయఅధికారిఅమర్నాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా గుడిపాడు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సంవత్సరము వాతావరణ శాఖ సూచించిన ప్రకారము ఎలినో ప్రభావము ఉంటుందని దాని మూలంగా మార్చి నుంచి మే వరకు తీవ్రవాడగాలులు మరియు ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని తెలియజేసి అలాగే జూన్ నుంచి ఆగస్టు వరకు వర్షపాతం తక్కువగా ఉంటుందని కావున దాని గుణ గుణంగా రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులు పంటల మార్పిడి చేసుకోవాలని ముఖ్యంగా బోర్ల కింద సాగు చేసే రైతులు అరతడి పంటలు లేదా తప్పకుండా వరి వేయాల్సి వస్తే స్వల్పకాలిక రకాలు సాగు చేసుకోవాలని అలాగే ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం కారణంగా రాబోయే రోజుల్లో రైతులకు డీజిల్ ట్రాక్టర్లు మరియు పంపు చెట్లకు వాడే డీజిల్ లభ్యత మరియు ధరలుపెరిగే అవకాశం ఉందని ఎరువులు తయారు చేసే ముడి సరుకు రవాణాలో జాప్యం మరియు ధరలు పెరుగుదల కారణంగా రాబోయే ఖరీఫ్లో ఎరువులను భూసార పరీక్ష ఆధారంగా పంటకు కావలసిన మేర వాడుకోవాలని తెలియజేశారు అలాగే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం వర్తించాలంటే తప్పకుండా రైతు రిజిస్ట్రీ సంఖ్య కలిగి ఉండాలని లేనివారు తప్పకుండా రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని తెలియజేశారు రైతన్న మీకోసం కార్యక్రమం 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మరియు 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు గ్రామాల్లో జరుగుతుందని కావున రైతులందరూపాల్గొనాలనితెలియజేశారుఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు మాధవి లత ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# పులివెందుల ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసింది వైఎస్ కుటుంబమే

■ వైయస్ జగన్‌తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి ■ కూటమి ప్రభుత్వంలో ముందుకు సాగని అభివృద్ధి సంక్షేమం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఘనత ఒక్క వైయస్ కుటుంబానికి దక్కుతుందని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. మంగళవారం పులివెందుల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు కౌన్సిల్ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కార్యాలయం లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరంమున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీని ఎంతో పరిశుభ్రంగా ఉంచుతూ ఎక్కడా కూడా ప్రజల నుంచి ఎటువంటి ఆరోపణలు తీసుకురాకుండా పులివెందుల ప్రాంతాన్ని వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రిగా పనిచేసిన వైస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలో కూడా ఏ పార్టీ నాయకులు పట్టించుకోని సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుండి ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవలు అందించడం జరిగిందన్నారు. కరోనా లాంటి విపత్కర సమయంలో కూడా కరోనాను ఎదుర్కొని ఎంతో మంది ప్రజల ప్రాణాలు కాపాడిన గొప్ప వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కూడా అనేక అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత వైయస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైయస్‌ఆర్సీపీ ప్రభుత్వ అయామంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలను తీసుకురావడం జరిగింది అన్నారుఅందులో భాగంగా పులివెందులలో కూడా సుమారు 56 ఎకరాలలో 500 కోట్ల రూపాయల తో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను గురించి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అలాగే పులివెందులలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు పులివెందుల మోడల్ టౌన్‌లోభాగంగారోడ్లువిస్తరణ పట్టణ సుందరీకరణ ఉల్లిమెళ్ళ లేక్ పార్క్ శిల్పారామం అభివృద్ధి సంస్థ రైతులకు గిట్టుబాటు ధరలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయన్నారు. ప్రభుత్వ గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ సేవలను ఇళ్ల ముందుకే తీసుకెళ్లి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఎప్పటి సమస్యలు అప్పుడు పరిష్కరించే విధంగా



వాలంటీర్లను నియమించడం జరిగిం దన్నారు. ఇలారాష్ట్రాన్నిఅభివృద్ధి పథంలో నడిపిం చిన ఘనత కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అన్నారు కానీ కూటమి సర్కార్ అధికారంలోకివచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సంక్షేమ పథకాలను గాలికి వదిలేసింది అన్నారు అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి తో పాటు కౌన్సిల్ సభ్యులు అందరినీఘనంగాసన్మానించారు ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి పట్టణ ఉపాధ్యక్షుడు వార్నపల్లి కిషోర్ కౌన్సిలర్ కోడి రమణ లక్ష్మీ భార్గవి లక్ష్మీ ప్రసన్న కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలకు విచ్చేయండి

– జిల్లా కలెక్టరుని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన,మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లిలో వెలసిన తొగట వీర క్షత్రియుల ఆరాధ్య దైవం శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో నేటి నుండి అనగా (బుధవారం) జరిగే జ్యోతి ఉత్సవాలకు హాజరు కావాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ని ఆలయ గౌరవ ఉపాధ్యక్షులు,రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,సెక్రటరీ బండి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య,ఉప్పు శ్రీనివాసులు,డాక్టర్ నార్నవరంవెంకటేష్,బొల్లుదివాకర్‌తదితరులుకోరారు. ఈమేరకు మంగళవారం కలెక్టర్‌ఛాంబరులో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి ప్రతిమతోపాటు ఆహ్వానపత్రికనుఅందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకోవడంఆనవాయితీఅన్నారు. అదేస్ఫూర్తితోఈ ఏడాది ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఈ ఉత్సవాలకు హాజరై అమ్మవారి కృపకుపాత్రులుకావాలనికలెక్టరునిఆహ్వానించడం జరిగిందన్నారు. ఈఉత్సవాలకుజిల్లాఅధికారులను,రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని ప్రజలంతా ఈవేడుకలకుహాజరైజయప్రదంచేయాలనిఆయన పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పథకాలు రైతన్నకు భరోసా

ఇంటింటికి తిరుగుతూ పథకాలపై ప్రజలకు అవగాహన టిడిపి



**చిట్వేలి మేజర్ న్యూస్ :** రైతులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో రైతు భరోసా నేరుగా రైతుల అకౌంట్లో 6000, అందించిన కూటమి ప్రభుత్వానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా రైతు భరోసా పై ఇంటింటికి తిరుగుతూ ప్రతి రైతుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నేరుగా అకౌంట్లో రైతు భరోసా అందించడం పట్ల రైతన్న మీకోసం పేరుతో గడప గడప తిరగడం ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అనంతయ్య యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు బాలు రామాంజనేయులు, మండల వ్యవసాయ అధికారి సుధాకర్, గిరిబాబు, మద్దిన చంద్రమోహన్ నాయుడు, హరిబాబు, కాటూరి నరసింహులు, సుబ్బరామయ్య, రంగయ్య, శంకరయ్య, బుంగటావుల నాగార్జున, బొంతల సాయికిరణ్, ఓబయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వెబ్సైట్ రూపొందించిన విధ్యార్థి

■ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఘనత ■ స్వర్గధామం వెబ్సైట్ ఆవిష్కరణ




**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీ ఇసిఇ విభాగం మూడో సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థి సాయినాథ్ రెడ్డి స్వర్గధామం అనే ఆధునిక వెబ్సైట్ ని రూపొందించారు. ప్రజల ముందుకు తీసుకువచ్చే దిశగా ఆ వెబ్సైట్ ని నంద్యాలలో ఆవిష్కరించారు. ఆధునిక డిజైన్, వేగవంతమైన పనితీరు, వినియోగ దారులకుసులభమైనఅనుభవం, ఈ మూడు అంశాలపై సమన్వయం చేస్తూ రూపొందించిన వెబ్సైట్, సొల్యూషన్ స్పాట్ నైపుణ్యానికీ నిదర్శనంగా నిలిచింది. ప్రాజెక్టుకు నాయకత్వం వహించిన యువ పారిశ్రామిక వేత్త సాయినాథ్ రెడ్డి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. చిన్న వయసులోనే టెక్నాలజీరంగంలోతనదైన ముద్ర వేస్తూ సామాజిక అవసరాలకుఅనుగుణంగా డిజిటల్ పరిష్కారాలను అందించడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. సొల్యూషన్ స్పాట్ టీమ్, విద్యార్థి సాయినాథ్ రెడ్డి లను ఘనంగా సత్కరించారు. వెబ్సైట్‌ద్వారాసేవలుప్రపంచవ్యాప్తంగా అందుబాటులోవస్తాయనివెల్లడించారు. ప్రాజెక్ట్‌లో గౌసియా, లహరి, మణికుమార్ వంటి ఓువ ఇంజనీర్లు సేవాదృక్పథంతోపనిచేసివెబ్సైట్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. సొల్యూషన్ స్పాట్ సంస్థ ఆర్కేవ్యాలీ విధ్యార్థి సాయినాథ్ రెడ్డి నాయకత్వంలో టెక్నాలజీనిసామాజికసేవతోకలిపిఒకకొత్త ప్రమాణాన్ని సృష్టించింది. స్వర్గధామం వెబ్సైట్ ఆవిష్కరణ ఆ ప్రయాణానికి బలమైన ఆరంభంగా నిలిచింది.

# పుల్లంపేట పీహెచ్‌సీలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం కొనసాగింపు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పుల్లంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం వైద్యాధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతోంది. డిప్యూటీ డీఎంఎస్ఓ డాక్టర్ ఎస్. శేఖర్, డాక్టర్ ఎస్. అశ్విని చంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో మొత్తం 402 మంది బాలికలు అర్హత కలిగి ఉన్నారని, ఇప్పటివరకు 95 మంది బాలికలకు టీకాలు వేసినట్లు తెలిపారు. టీకా కార్యక్రమానికి సంబంధించిన సమ్మతి పత్రాలను తల్లిదండ్రుల నుండి స్వీకరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ప్రారంభ తేదీ నుండి 90 రోజుల పాటు నిరంతరంగా కొనసాగుతుందని, మండలంలోని అర్హత కలిగిన బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుండి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీహెచ్ఓ రాజా, సూపర్వైజర్లు మహేష్, కె.వి. సుబ్బారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# కైజిన్ - 2కె26లో విజేతలకు ప్రశంసలు



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** నంద్యాల లోని ఆర్జీఎం కాలేజిలో కైజిన్ - 2కె26 పేరుతో నిర్వహించిన మేనేజ్మెంట్ మీట్ లో యోగివేమన విశ్వ విద్యాలయం మేనేజ్మెంట్ విభాగ విద్యార్థులు ప్రతిభను చాటి బహుమతులు అందుకున్నారని అ శాఖ విభాగ అధిపతి డాక్టర్ పి సరిత తెలిపారు. ఆ మీట్లో విజేతలుగా నిలిచిన వారిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూయంగ్ మేనేజర్ ఈవెంట్లో పి. గురుబాయి, జి. వైష్ణవి, బి. రూపాదేవి, కె. పూర్ణను క్రోన్ క్యాటలెస్టా నగదు బహుమతి పొందారని చెప్పారు. పేపర్ ప్రెజెంటేషన్ లో పి. శ్వేత, యస్ చరిత, రెండవ స్థానంలో నిలిచి నగదు బహుమతి అందుకున్నారన్నారు. బజ్ స్పార్క్ పోటిలో బి. నందిని, ఎం. వినోద్ కుమార్, డి. విక్రాంత్, ఎ. చైతన్య తృతీయ స్థానంలో నిలిచి వారి ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను వెలికితీసె వేదికగా నిలిచిందని ప్రతిభవంతుల అభిప్రాయం వ్యక్తం చేశారు. మేనేజ్మెంట్ శాఖలోని అధ్యాపకులు విద్యార్థులను ప్రశంసించారు.

# శ్రీ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

చైర్మన్ మల్రెడ్డి చంద్రశేఖర్



**కడప మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం కొత్తపేట గ్రామంలో వెలిసి ఉన్న ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ గంగమ్మ తల్లి దేవాలయంలో కడప తెలుగుదేశం పార్టీ కోశాధికారి మరియు శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో అందరి కుటుంబాలలో వెలుగులు నిండి అందరికీ శుభాలు కలగాలని గంగమ్మ తల్లినికోరుకున్నారు. ఈకార్యక్రమంలోసుబ్బరాయుడు,శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం

సీఐ శ్రీనివాసులు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరురూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీని వాసులు ఆధ్వర్యంలో కోడూరు సర్కిల్ పరిధిలో శక్తి టీమ్ ద్వారా పుల్లంపేట మండలంఉడుములవారిపల్లి,ప్రకాష్‌నగర్‌గ్రామాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, బాల్య వివాహాల నిషేధం, చైన్ స్నాచింగ్ ఘటనలు, సైబర్ నేరాల నుండి రక్షణ చర్యలు, గంజాయి వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని వివరించారు.ప్రజలు ఎప్పటికప్పుడు అప్ర మత్తంగాఉండాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ శ్రీనివాసులు సూచించారు. మహిళల భద్రత కోసం శక్తి టీమ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలసర్వసభ్యసమావేశం ఎంపీడీవో సభా కార్యాలయంలో నేడు బుధవారం మండల అధ్యక్షురాలు ఆవుల నాగశ్రీ లక్ష్మి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సునీల్ కుమార్ తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు తప్పకహాజరుకావాలన్నారు.మండల సమావేశంలో వ్యవ సాయశాఖ,విద్యుత్ శాఖ,రెవిన్యూ శాఖ, హార్టికల్చర్, రోడ్లు భవనాలు, ఉపాధి హామీ,సెరికల్చర్,పశుసంవర్ధకశాఖ,వైద్యఆరోగ్యశాఖ,మహిళాశిశు సంక్షేమం, రవాణాతదితరశాఖలపైసమీక్షనిర్వహించనున్నట్లుతెలిపారు. తమతమ శాఖల కు సంబంధించిన పూర్తి నివేదికలతో అధికారులు హాజరు కావాలన్నారు.

# రంజాన్ పర్వదిన ప్రార్ధనలకు భారీ బందోబస్తు ఏర్పాట్లు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో మండల తహసిల్దార్ కె అమర్నాథ్ సిఐ చంద్రశేఖర్, ఎస్సై లక్ష్మి ప్రసాద్ రెడ్డి మైసూర్ వారిపల్లి గ్రామ ప్రజలతో ,ముస్లిం సోదరులతో సమావేశమై వారితో చర్చించి రంజాన్ ప్రేయర్స్ ని ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని వారుకోరారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూరంజాన్ పర్వదిన వేడుకల ను పురస్కరించుకుని విశాలంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో రంజాన్ పర్వదిన ప్రార్ధనలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను కూడా పరిశీలించి, ముస్లిం సోదరులకు విశాలమైన వారికి అనుగుణంగా ఉండే భూభాగాన్ని సూచిస్తున్నట్లు వారు తెలిపారు.

# గర్భిణీ ఆత్మహత్యాయత్నం



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు మండలంలో గర్భిణీ మహిళ ఆత్మహత్యాయత్నం కలకలం రేపింది. కడప రోడ్డులోని వెంకటాద్రి ఇండ్లకు చెందిన యశ్వంత్ భార్య జయశ్రీ (21), కె.వి.పల్లి మండలం అంబువారిపల్లె గ్రామానికి చెందినది. ఏడాది క్రితం వివా హం కాగా, ప్రారంభంలో సవ్యంగా ఉన్న దాంపత్య జీవితం తరువాత భర్త అను మానం, అత్తమామల కట్న వేధింపులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు బాధితురాలు తెలిపింది. వేధింపులు తట్టుకోలేక మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఉన్న విషపదార్థం తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు వెంటనే పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఆమె నాలుగో నెల గర్భిణీగా ఉండటంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి రేఫర్ చేశారు. కేసుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నవోదయలో స్టేట్ ర్యాంకు సాధించిన శాంతినికేతన్ విద్యార్థి

- విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

**కలికిరి మేజర్ న్యూస్ :** నవోదయ ఎంట్రన్స్ లో కలికిరి కోచింగ్ సెంటర్ కు చెందిన విద్యార్థి బి.చరణ్ అత్యుత్తమ ప్రతిభ కనపరిచి 100% మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించాడు. ఆయనతో పాటు కే మోక్షిత్ రెడ్డి 95% మార్కులు సాధించి స్టేట్ 9వ ర్యాంకు సాధించాడు. దీంతో శాంతి నికేతన్ నవోదయ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ ప్రతాప్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ శివకుమార్ ఆనందం వ్యక్తం చేశారు. 2025-26 నవోదయ విద్యాసంవత్సరానికి గాను శాంతినికేతన్ కోచింగ్ సెంటర్ నుంచి 20 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు హాజరుకాగా వారిలో అనురాగ్ రెడ్డి 97.5 మార్కులు, వెంకట్ గణేష్ 86.25 మార్కులు, మహేంద్ర నాయుడు 83.75, పంచ జన్య రెడ్డి 83.75, సాయి రిషిక 78.75, రిధాన్ 78.75,హర్షిత్ 75,9వతరగతి చెందిన వై చరణ్జిత్ 74 మార్కులు సాధించారు. అనంతరం రాష్ట్రంలో అత్యంత ర్యాంకు సాధించిన విద్యార్థి చరణ్ స్థానిక ఎమ్మెల్యేనల్లారికిషోర్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలవగా ఆయన స్టేట్ ర్యాంకు సాధించి కోచింగ్ సెంటర్‌కు,కలికిరికిమంచిపేరు తీసు కొచ్చావని విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.



ఇలాంటిమెరుగైనవిద్యార్థులను మరి కొంతమందిని తయారుచేయాలనిప్రిన్సిపల్ శివకుమార్ కరస్పాం డెంట్ ప్రతాప్ కుమార్ రెడ్డిని అభినందించారు.

# పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు

మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**కలికిరి మేజర్ న్యూస్ :** పార్టీ కోసం కష్టపడిన వారికిపదవులుదక్కుతాయనిపీలేరు మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం కలికిరి మండలం గుట్టపాలెం గ్రామపంచాయతీ ఇంచార్జ్ మరియు మండల ప్రధాన కార్యదర్శి అయిన కంభం ద్వారక నాద రెడ్డి వాల్మీకిపురం వైసీపీ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలవడంజరిగింది. ఈసందర్భంగాఆయన మాట్లా డుతూ మండల ప్రధాన కార్యదర్శిగా మరియు గుట్టపాలెం గ్రామం ఇన్చార్జిగా పార్టీ బలోపేతంగా ద్వారకనాథ్ రెడ్డి పని చేస్తున్నాడని కొనియాడారు. నియోజకవర్గంలో అత్యంత కీలకంగా బాధ్యతా యుతంగా పార్టీ కోసం కష్టపడి రాబోవు ఎన్నికల లో సర్పంచ్ మరియు ఎంపీటీసీల ఎన్నికలలో గెలుపేలక్ష్యంగాపనిచేయాలనిసూచించినట్లు తెలి పారు. కష్టకాలంలో పార్టీని కాపాడిన వారు పార్టీకి పనిచేసిన వారు పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారు భవిష్యత్తులో మంచి ఫలితాలను పొం దుతారని నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి పథకాలన్నీ కూడా విస్మరించి రెడ్ బుక్కు రాజ్యా



ంగాన్ని అమలు చేస్తూ సోమవారం కూడా తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి పైన, వైసీపీ కార్యకర్తలపైనరాద్ధాంతాలు చేస్తూ కేసులు నమోదు చేయుటకు వెనుకాడలేదని రాబోవు స్థానిక సంస్థలలో దీనికి అంతటికి కూడా గుణపాఠం చెప్పే రోజు వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కంభం ద్వారకానాథ్‌రెడ్డి, గోపాలు, ఓబయ్య, పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే రైతన్న మీ కోసం కార్యక్రమ వారోత్సవాలు



రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఏవో

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మం డలంలోని తెల్లపాడు మరియు కొండపేట గ్రామా ల్లో రైతన్న మీ కోసం కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు కుటుంబానికి వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించే అన్ని రకాల పథకాల గురించి అవ గాహన కల్పించారు. ఎపి యఫ్ ఆర్ రిజిస్ట్రేషన్, ఎలినినో ప్రభావం గురించి రైతులకు వివరించుట, ఉబరైజేషన్ మొదలగు విషయాల గురించి వివరించారు పొలం కలిగి ఉన్న ప్రతి రైతు ఎపి యఫ్ ఆర్ పోర్టల్ లో రైతులు రిజిస్ట్రేషన్ చేసు కోవాలి అన్నారు.పకృతి వ్యవసాయ విధానాలను అనుసరిస్తూ పంటలు సాగు చేసుకోవాలి అన్నారు. గ్రామంలో రైతులకు పకృతి వ్యవసాయ సిబ్బంది ద్రవ జీవమృతం తయారు చేసే విధానం గురించి డెమో రూపంలో వివరించారు.పియం డీఎస్ పద్ధతులనుఅనుసరిస్తూపంటలు సాగు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు రైతన్న మీ కోసం సంబంధించిన కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సిబ్బంది జి. పావని, సునీల్ కుమార్ పకృతి వ్యవసాయ సిబ్బంది ప్రజాప్రతినిధులు రోసి రెడ్డి ఈశ్వర్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని అధిగమించిన సింహాద్రిపురం మార్కెట్ కమిటి

- నాలుగేళ్ళలో తొలిసారి లక్ష్య సాధన

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి (బి.టెక్ రవి) సూచన లతో సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించినట్లు మార్కెట్ కమిటి చైర్మన్ బండి రామసూరా రెడ్డి తెలిపారు. సింహాద్రిపురం లోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో మంగళవారం ఆయన సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మార్కెట్ రుసుము రూ.24.00 లక్షలు లక్ష్యంగా ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు తెలిపారు. మార్కెట్ రుసుము మంగళవారం నాటికి రూ. 24.15లక్షలు సాధించినట్లు తెలిపారు. సింహాద్రి పురం వ్యవసాయ మార్కెట్ కమిటి ఏర్పడి ఇప్పటికి



నాలుగేళ్ళు అయిందని, కూటమి ప్రభుత్వ హ యాంలోనే మొదటి సారి లక్ష్యాన్ని సాధించినట్లు చైర్మన్‌బండి రామసూరారెడ్డితెలిపారు. లక్ష్యసాధన కు కృషి చేసిన ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యో గులను చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమం లోసహాయకార్యదర్శి వి. శ్రీధర్ రెడ్డి, పర్యవేక్షకులు సి. హర్ష వర్ధన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# దిగజారుడు రాజకీయాలు వైసీపీకే చెల్లింది

- అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలన
- కడప జిల్లా టిడిపి అధ్యక్షులు భూపేష్ రెడ్డి

**కడప రూరల్ మేజర్ న్యూస్:** దిగజారుడు రాజకీయాలు వైసీపీకే చెల్లిందని,మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీతను అడ్డుపెట్టుకుని టిడిపి లబ్ది పొందాలని చూస్తుందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వ్యాఖ్యలపై కడప జిల్లా టిడిపి అధ్యక్షులు భూపేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో అభిమానం కొరవడి 11 సీట్లకు పరిమితమైనప్పటికీ వైసీపీ నాయకుల తీరు, బుద్ధి ఏమాత్రం మారలేదని, దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా సీఎం చంద్రబాబు నాలుగవసారి పాలన సాగిస్తు న్నారని, మహిళను అడ్డుపెట్టుకొని రాజకీ యాలు చేయాల్సిన దౌర్భాగ్య స్థితిలో టిడిపి లేదన్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్ వివేకానందరెడ్డి హత్యను అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ది పొందినది రాష్ట్ర ప్రజలకు తెలిసిందే అన్నారు. హత్యా రాజకీయా లకుటిడిపిలో తావు లేదని చెప్పారు. ప్రజా వ్యతిరేక



పాలనతోవిసిగి, వేసారిన ప్రజలు వైసీపీని దింపుడు గల్లం దాటించారన్నది , వైసిపి నాయకులు గ్రహి ంచాలన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేయాలని 30 వేల కోట్లతో ప్రణాళిక రూపొందించడం జరిగిందని గుర్తు చేశారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

▪ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ▪ " రైతన్న మీకోసం - ఇంటింటికి " కార్యక్రమానికి హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు







**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్;** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రైతులకు అవసరమైన చర్యలు చేపడుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. మంగళవారం నాడు ఒంటిమిట్ట మండలం, గొల్లపల్లె గ్రామం,దర్జీ పల్లె నందు నందు పర్యటిస్తూ "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ " రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతుల ఇండ్ల వద్దకే వెళ్లి చమర్తి జగన్ మోహన్ రాజు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రైతన్నలకు అన్నదాత సుఖీభవ నిధులు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం రైతులు చేపడుతున్న వ్యవసాయ పనులపై కూడా జగన్ మోహన్ రాజు ఆరా తీశారు. అనంతరం పొలాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులతో చమర్తి మాట్లాడి స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోటిడిపిమండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి. జడ్పిటిసి ముద్దుకృష్ణ రెడ్డి. క్లాస్ 1 ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ. టిడిపి సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు. టిడిపి ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య. క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మగుంట్ల ఈశ్వరయ్య. గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తి సుబ్బరాయుడు. అగ్రికల్చర్ ఏవోమంజులరాణి. టిడిపి సీనియర్ నాయకుడుసాలా బాద్ బుజ్జి. గజ్జలశ్రీనివాసులు రెడ్డి. యూనిట్ ఇంచార్జి చంద్రపాల్. టిడిపి సీనియర్ నాయకులు శివారెడ్డి. సర్పంచ్ బిలక్ష్మీనరసయ్య. చెల్లా రోశయ్య. టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి. టిడిపి సీనియర్ నాయకులు మౌలాలి. వెంకటసుబ్బయ్య . గొల్లపల్లి మాజీ సర్పంచ్ ఒంటిమిట్టకు చెందిన పలువురు పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉగాది పండుగ ముందు లింగాల మండలంలో గ్యాస్ సిలిండర్ల కొరత వినియోగదారుల ఆందోళన



పట్టించుకోని అధికారులు

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో ఉగాది పండుగ సమీపిస్తున్న వేళ గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా ఏర్పడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇండియన్ గ్యాస్ మరియు హెచ్.పీ గ్యాస్ సరఫరా వాహనాలు గ్రామాలకు సకాలంలో రాకపోవడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిలిండర్ల కోసం ముందుగానే బుకింగ్ చేసుకోవాలని డీలర్లు సూచించినప్పటికీ, కొంతమందికి బుకింగ్ జరగకపోవడం, మరి కొందరికి బుకింగ్ చేసినా సిలిండర్లు అందడం లేదని వినియోగదారులు చెబుతున్నారు. బుకింగ్ అయ్యింది కానీ స్టాక్ లేదు అంటూ డీలర్లు చెప్పడం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇక కొంతమంది డీలర్లు ఈ కొరతను అవకాశంగా మార్చుకుని అధిక ధరలు వసూలు చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పండుగ సమయం కావడంతో వంట గ్యాస్ అవసరం ఎక్కువగా ఉండటంతో, మహిళలు ప్రత్యేకంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఏ గ్రామంలోకి వెళ్లిన ఇంటి బయట కాళీ సిలిండర్ పెట్టుకుని ఎదురుచూస్తున్న వినియోగదారులు ఉగాది పండుగ దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి గ్రామాలకు సరిపడా గ్యాస్ సిలిండర్ల సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్



▪ బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ ▪ టిడిపి మైనార్టీ నాయకులు ఇర్ఫాన్, కొండ సుబ్బయ్య.

**కడప మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని టిడిపి మైనార్టీ నాయకులు ఇర్ఫాన్, టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య ల ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ సర్కిల్ నందు రంజాన్ మాసం సందర్భంగా దాదాపు 500 మందికి బిర్యాని ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మైనార్టీ నాయకులు అమిర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి అమీర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ప్రతి ఒక్కరిని ఆహ్వానించి అందరం ఒక్కటని, అందరం సోదర భావంతో మెలగాలనే ఆలోచనతోనే ఈ బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలుఆరాధన ప్రార్థనలుమనుషుల్లో ప్రేమ ,సోదరభావం,మానవత్వంవంటి సద్గుణాలను పెంపొందించడమేరంజాన్‌ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందువల్ల మైనార్టీ సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు. అలాగే ముస్లిం సోదరులందరూ ఎంతో నిష్ఠగా ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ అల్లా మన్ననలు పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు దేవి, దస్తగిరి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి జైలు శిక్ష



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** కడప జిల్లా చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 376/2023 కేసులో నిందితుడికి కోర్టు జైలు శిక్ష విధించింది. ఈ కేసును కడపలోని అదనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జి.సి. ఆసిఫా సుల్తానా విచారించి తీర్పు వెల్లడించారు. వివరాల ప్రకారం, 2023 అక్టోబర్ 26న సాయంత్రం సుమారు 6.30 గంటల సమయంలో చింతకొమ్మదిన్నె మండలం ఆర్. కృష్ణాపురం గ్రామంలో రామ్మోహన్ రెడ్డి కిరాణా షాప్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఫిర్యాదుదారు పిల్లనారి గాండ్ల గంగాదేవి కుమారుడు జగదీష్ సింహాద్రిపై నిందితుడు సోము శివ ప్రశాంత్ దాడికి పాల్పడ్డాడు. బీరు సీసాతో తలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఆరోపణలు ఉన్నాయి. గాయపడిన బాధితుడిని వెంటనే కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై అక్టోబర్ 31న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసువిచారణలోసాక్ష్యాలు, వాంగ్మూలాలను పరిశీలించిన కోర్టు, నిందితుడు దోషిగా తేల్చింది. దీంతో భారతీయ దండన చట్టం సెక్షన్ 307 కింద రెండుసంవత్సరాల జైలుశిక్షతోపాటు రూ. 10,000 జరిమానా, సెక్షన్ 324 కింద మరో రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన సబ్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాసుల రెడ్డి, కోర్టులో వాదనలు వినిపించినఏపీపీబొక్కసం శ్రీనివాసులు, సాక్షులను సమర్పించిన పోలీస్ సిబ్బందిని కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

## ఆస్తి పన్నుపై 50 శాతం వడ్డీ మాఫీ

– మున్సిపల్ కమిషనర్ శేష ఫణి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పురపాలక పరిధిలోని ఇంటి పన్ను, ఖాళీ స్థలముల పై 50 శాతం వడ్డీ మాఫీ అవుతుందని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి అన్నారు. మంగళవారంఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంటి పన్ను, ఖాళీ స్థలములపన్ను బకాయిలపై జీవో ఎంఎస్ నెంబర్ 58 ప్రకారం ఇంటి పన్ను, ఖాళీ స్థలము బకాయిలు ఉన్న యజమానులు ఏక మొత్తం ఈ నెల 31 వ తేదీ లోపు చెల్లింపు బకాయిలు దారులు ఏక మొత్తం చెల్లించినట్లయితే వడ్డీ పై 50 శాతం రాయితీని ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని పురపాలక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థుల ప్రతిభను గుర్తించాలి





**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కాగా..ఖాజీపేట మండలం గౌతమ్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కు చెందిన జి.లక్ష్మి సురేఖ, వై.అనుప్రియలు మండలంలోనవోదయసీటు సాధించినట్లుకరస్పాండెంట్‌సునీత,ఉపాధ్యాయుడురామచంద్ర తెలిపారు. విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగానే పోటీ పరీక్షల్లో పాల్గొంటున్నారని, బట్టీ చదువులు కాకుండా వారిలోని నైపుణ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలని వారు సూచించారు. తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సుస్థిరాభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సుస్థిర అభివృద్ధి ప్రణాళిక పై ఒక రోజు ఎంపీటీసీలకు, వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులను నిర్వహించినట్లు ఎంపీడీవో సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా తరగతులను నిర్వహించారు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సంబేపల్లి మండలం ల అన్ని గ్రామాలు చేరుకోవాలని తెలిపారు . ఇందుకోసం9 రకముల థీమ్స్ , 17 లక్ష్యాలు ను చేరుకొనే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు గ్రామ స్వరాజ్యానికి పాటు పడిన మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి కార్యక్రమాన్ని జరుపుకున్నారు ఒకరోజు శిక్షనా కార్యక్రమాని సభ్యులు హాజరైనట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ.ఓ షేక్ కలీముల్లా బేగం జి ఎస్ డబ్ల్యూ ఓ మండల స్థాయి అధికారి నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు

## సౌమ్యనాథుని దర్శించుకున్న చమర్తి లోకేష్ రాజు



**నందలూరు మేజర్‌న్యూస్:** మంగళవారం శ్రీ సౌమ్యనాథ స్వామి ని తెలుగు దేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తనయుడు చమర్తి లోకేష్ రాజు దర్శించుకున్నారు ముందుగా స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు అనంతరం లోకేష్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందలూరు సింగిల్ విండో అధ్యక్షులు పసుపులేటి ప్రవీణ్ కుమార్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరి వేణుగోపాల్, నీటి సంఘం అధ్యక్షులు భూశెట్టి వెంకటసుబ్బయ్య, టిడిపి పాటూరు గ్రామ అధ్యక్షులు ముమ్మడిశెట్టి రమేష్, నాయకులు నారాశెట్టి శివ, ఆవుల రమేష్, ఎంపీ రావు, అనిల్ ,సూరి తదితరులు పాల్గొన్నారు

# వైఎస్సార్సీపీ నాయకులపై దాడి అప్రజాస్వామికం

■ రెడ్ బుక్ రాజ్యాంగంతో ఏపీలో ప్రజాస్వామ్యానికి ముప్పు ■ వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తిరుపతిలో టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు రాజీనామా కోరుతూ సోమవారం శాంతి యుతంగా ధర్నా చేస్తున్న వైయ సార్సిపి నాయకులపై జరిగిన దాడిని ఖండిస్తూ రాజ్యాంగ శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మదనపల్లె నియోజక వర్గం సమన్వయకర్త ఎస్.నిసార్ అహమ్మద్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంగళ వారం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యా ంగం ప్రతి పౌరుడికి శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేసే హక్కును కల్పించిందన్నారు. టిటిడి చైర్మన్ పదవి చేపట్టినప్పటి నుండి బి.ఆర్.నాయుడు వివాదాస్పదంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఇటీవల ఒక మహిళ వ్యవహారంలో ఆయన ప్రత్యక్షంగా దొరికిపోయి అభాసుపాలు కావడంతో పరమ పవిత్రమైన తిరుమల ప్రతిష్ట దిగజారిందని, టిటిడి చైర్మనుగా కొనసాగడానికి అనర్హుడని భక్తులు భావిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో తిరు



పతిలో టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు రాజీనామా కోరుతూ శాంతియుతంగా ధర్నా చేస్తున్న వైయసార్సిపి నాయకులు మరియు కార్య కర్తలపై జరిగిన దాడి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన అధికార పార్టీ వారిని వదిలిపెట్టి,దాడికి గురైన వైయసార్సిపి శ్రేణులపై కేసు పెట్టడం అనేది రెడ్ బుక్ రాజ్యాంగ అమలుకు ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. మునిసిపల్ ఛైర్పర్సన్ వి.మనూజా రెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్న వారిపై దాడులు జరగడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని,ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉండాలన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని 6వ వార్డులో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,కౌన్సిలర్ ప్రసాద్ బాబు,హర్షవర్ధన్ రెడ్డి,సుధాకర్,ఈశ్వర్ నాయక్, సీని యర్ నాయకులుఎల్.రఘునాథరెడ్డి,ఆవుల మల్లికార్జున, శీలం రమేశ్,బీరంగి రేవతి,శారదరెడ్డి, నాగమణి, లలితమ్మ,కొత్తపల్లిమహేశ్,నరసింహులు నాయుడు, శంకర్ నాయక్, శ్రీకాంత్,చరణ్, చెన్నకృష్ణ,పవన్ తేజ,కొప్పల రమణ ,మాలె పాడు చలపతి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,నూర్,వెంకటేష్ యాదవ్, జబితో పాటు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుడ్డశనిగ రైతులకు ఇచ్చింది గోరంతే

- కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** బుడ్డశనిగ రైతులకు ప్రభుత్వం ఇవ్వాల్సింది కొండంత కాగా ఇచ్చింది గోరంతే అని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. జిల్లాలో 21 బుడ్డశనిగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, క్వింటా రూ.5875 చొప్పున మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశారన్నారు. రైతుల నుంచి 12,630 మెట్రిక్ టన్నుల బుడ్డశనిగను కొనుగోలు చేశారని, ప్రభుత్వం వీరికి రూ. 74,21 కోట్లు ఇవ్వాల్సి ఉండగా రూ. 1.68 కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. ఓ వైపు వరిధాన్యం రైతులకు కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకో వస్తుందన్నారు. బుడ్డశనిగ రైతులకు నెలరోజులైనా వీరిఖాతాల్లో డబ్బు జమ చేయకపోవడం దురదృష్టకరమని, వెంటనే వీరి ఖాతాల్లో జమ చేయాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి 21 నెలలైన ఇప్పటికీ కొత్తగా సామాజిక పెన్షన్ ఒక్కరికి కూడా ఇవ్వక పోవడంశోచనీయం అన్నారు. కాంగ్రెస్ నాయకులు డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, రామకృష్ణ,అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేషు పాల్గొన్నారు

# డ్రగ్స్, గంజాయి మాఫియాను అరికట్టాలి

■ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి ■ డివైఎఫ్ఐ,ఐద్వా సంఘం డిమాండ్




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని, డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకొని డ్రగ్స్ ను అంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని,వీరణాల. శివకుమార్ తెలిపారు. డివైఎఫ్ఐ జన చైతన్య జీపు జాతా బద్వేలు లో ప్రారంభమై పోరుమామిళ్ళ కు చేరుకుంది. ఈ సందర్భంగా చిన్ని,శివకుమార్, ఐద్వా జిల్లా నాయకురాలు గౌసియా బేగం లు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై విచక్షణ కోల్పోయి ఉజ్వల భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ గంజాయి మాఫియాను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. డ్రగ్స్, గంజాయి మాఫియాను నిర్మూలించాలన్నారు. విద్యాసంస్థల వద్ద టాక్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్ధాలపై పాఠ్యపుస్తకాలలో ప్రభుత్వం ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చాలన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక మత్తు విముక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని తద్వారా క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రధానంగా ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్లనే యువత చెడు మార్గాల వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని, కావున పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సునీల్‌కుమార్,జిల్లా కమిటీ సభ్యులు విజయ్, పోరుమామిళ్ల డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మునిరత్నం సుందరయ్య కెవిపిఎస్ మండల కార్యదర్శి రవికుమార్ సిఐటియు మండల కార్యదర్శి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేసిన బీజేపీ నాయకులు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు భారతీయ జనతా పార్టీ ఒకటవ పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్రరావుఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ నాయకులు ప్రొద్దుటూరులో గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ పట్టణంలో గ్యాస్ కొరత లేదని, అనవసరంగా గ్యాస్ బుక్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందరూ ఒకేసారి బుక్ చేయడం వల్ల సామాన్యు లకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని, పుకార్లను నమ్మవద్దని, కేవలం అవసరం ఉన్న వారు మాత్రమే సిలిండర్లు బుక్ చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కంబగిరి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు తుపాకుల చౌడయ్య, గోసంరక్షణ సమితి అధ్యక్షులు శివనాగిరెడ్డి, పట్టణ కార్యదర్శులు హరికృష్ణ, మురళీ మోహన్ సీనియర్ నాయకులు చలపతిరావు ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సజావుగా కౌన్సిల్ సమావేశం

అజెండాలోని 5 అంశాలు ఆమోదం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశ భవనంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం తొలుత 5 అంశాల అజెండా తో ప్రారంభమైంది. కాగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్ మున్సిపల్ పార్క్ వద్ద వున్న ఫుడ్ కోర్టు రెన్యువల్ చేయాలని, నగరదీపికలను కొనసాగించాలని, 16వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ అంశాలను అజెండా లో ఛైర్మన్ కోరినా ఎందుకు చేర్చ లేదని ప్రశ్నించారు. కాగా మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి, అధికారులు సమాధానమిస్తూ నగరదీపికలను కొనసాగిస్తామని, కానీ మార్చి 31వ తేదీ వరకు గడువు వున్న నేపథ్యంలో అజెండా లో చేర్చలేదని తెలిపారు. 16వ వార్డు అభివృద్ధి కార్యక్రమాలపై వైసీపీ కౌన్సిలర్లు తమ ఛైర్మన్ ను వార్డు ప్రజలు నేరుగా కోరితే ఎందుకు చేర్చలేదని ప్రశ్నించగా అధికారులు సమాధానమిస్తూ ఎస్టిమేషన్ రూపొందించని కారణంగా చేర్చ లేదన్నారు. ఈ నేపథ్యంలో మరో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి.ఎస్. ఖాజా మోహిద్దీన్ ఆ అంశానికి సంబంధించి పూర్తయిన ఎస్టిమేషన్ కాపీని చూపించారు. అదేవిధంగా వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ మున్సిపల్ పార్క్ లో వున్న ఫుడ్ కోర్టు విషయమై మాట్లాడుతూ ఫుడ్ కోర్టు అంశాన్ని రెన్యువల్ చేయాలని కోరగా కమిషనర్ స్పందిస్తూ మున్సిపల్ చట్టం ప్రకారం గడువు ముగియని అంశాలపై ఏ నిర్ణయం తాను తీసుకోలేనని తెలిపారు. దాదాపు 100 రోజుల పాటు ఇంకా క్యాంటీన్ కు గడువు వుందని, ఇప్పుడు రెన్యువల్ విషయం ప్రస్తావించాల్సిన అవసరం లేదన్నారు. గడువు పూర్తయ్యే సమయానికి నిబంధనల ప్రకారం నిర్ణయిస్తామన్నారు. కాగా సంతృప్తి చెందని వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ ఆ ఫుడ్ కోర్టు నిర్వాహకులు అక్కడ పలు రకాల నిర్మాణాలు చేశారని, అక్కడ పని చేసే వారి జీవనం కూడా ఆలోచించాలని సూచించారు. ఈ నేపథ్యంలో మరో కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ పట్టణంలో సిఎంఆర్ షాపింగ్ మాల్ కు సంబంధించిన హోర్డింగ్ లు ఏర్పాటు చేశారని, వాటికి ఎన్ని రోజుల క్రితం అనుమతించారో, వారు రెన్యువల్ చేసుకున్నారో లేదో తెలపాల న్నారు. ఒక వేళ రెన్యువల్ లేకుండా కొనసాగిస్తున్న నేపథ్యంలో ఈ ఫుడ్ కోర్టు విషయంలో కూడా రెన్యువల్ చేయాలని తెలిపారు. మరో వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి మాట్లాడుతూ డివైడర్లలో వున్న లాలీపాప్ హోర్డింగ్ ల రెన్యువల్ ను ప్రస్తావిం చారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ స్పం దిస్తూ హోర్డింగ్ లు టౌన్ ప్లానింగ్ అధికారులకు సంబంధించిన విషయమని, సంబంధిత అధికారులు కలెక్టర్ శిక్షణా సదస్సుకు హాజరయ్యా రని, వారురాగానే వాటి గురించి తెలియపరుస్తానని వివరించారు. కాగా ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు మాట్లాడుతూ ఫుడ్ కోర్టు అంశాన్ని టేబుల్ అజెండాలో చేర్చితే ఆమోదిస్తామని, దీని కోసం సభను అరగంట పాటు వాయిదా వేశారు. సభ ప్రారంభమైన తర్వాత ఛైర్మన్ అజెండా లోని 5 అంశాలు ఆమోదించడంతో పాటు తాము పేర్కొన్న మరో 3అంశాలు కూడా మినిట్స్ లో పొందుపరిచి ఆమోదిస్తున్నామని వివరించారు. కాగా కమిషనర్ స్పందిస్తూ అజెండా లో అంశాలు ఛైర్మన్, కౌన్సిల్ ఆమోదించవచ్చని,లేని అంశాలు ఆమోదం కాదని, అవి మున్సిపల్ చట్టానికి వ్యతిరేకమని తెలిపారు. దీంతో ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, వైసీపీ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు సభ నుండి వెళ్లి పోయారు.



# నేడు మదనపల్లెలో కాంగ్రెస్ నేత నర్రెడ్డి తులసి రెడ్డి పర్యటన

**జయప్రదం చేయాలని కిసాన్ కాంగ్రెస్ నేత సింగం రామకృష్ణా రెడ్డి పిలుపు**

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ రాజ్యసభ సభ్యులు,ఏపీసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి నేడు అనగా బుధవారం మదనపల్లెలో పర్యటించనున్నట్లు కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ఛైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లె నుండి రోడ్డు మార్గంలో మదనపల్లెకి చేరుకుని సాయంత్రం 4.30 గంటలకు మీడియా సమావేశంలో పాల్గొంటారన్నారు. అనంతరం పట్టణంలోని సొసైటీ కాలనీ 2వ క్రాస్ నందు సాయంత్రం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొంటారన్నారు. ఏపీసీసీ మీడియా చైర్మనుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎన్.తులసి రెడ్డి క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అన్ని అంశాలపై మంచి పట్టు ఉన్న నేతగా ఆయనకు గుర్తింపు ఉందన్నారు. కావున నేడు జరిగే తులసి రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని సింగం రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.







## లింగాలలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం

### 14 ఏళ్ల బాలికలకు క్యాన్సర్ నివారణకు కీలక అడుగు

లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వికల్ క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమం ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా 14 సంవత్సరాల బాలికలను లక్ష్యంగా చేసుకుని టీకాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే 50 మందికి పైగా బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించినట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఈ టీకా ద్వారా భవిష్యత్తులో సర్వికల్ క్యాన్సర్ వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గించవచ్చని వైద్యులు పేర్కొన్నారు.హ్యూమన్ పాపిలోమా వైరస్ కారణంగా వచ్చే సర్వికల్ క్యాన్సర్‌ను ముందుగానే నివారించేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ టీకా శరీరంలో యాంటిజెన్లను ఉత్పత్తి చేసి, వాటి ద్వారా యాంటీబాడీలు తయారవుతూ వైరస్‌పై రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. ఈ సందర్భంగా సిహెచ్‌ఓ లింగాల రాళ్లబండి సంపత్ రంగనాథ్ మాట్లాడుతూ, బాలికలు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ఇలాంటి టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని, తల్లిదండ్రులు కూడా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని బాలికలకు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : స్థానిక పట్టణ పరిధిలోని తుపాకుల కాంప్లెక్స్ ప్రాంగణంలో మంగళవారం ప్రొద్దుటూరుకు చెందిన హర్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరం హర్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కె. విజయ నాగేంద్ర ఆధ్వర్యంలో తుపాకుల పవన్ కుమార్ రెడ్డి, మోపురి జయ భరత్ రెడ్డి కాంట్రాక్టర్ శేషారెడ్డి సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో రోగులకు ప్రముఖ వైద్యులు డాక్టర్ కే. విజయ నాగేంద్ర, డాక్టర్ సమితాపాది, డాక్టర్ కె. రేవతి, డాక్టర్ సాయి గణేష్, డాక్టర్ శ్రీ లక్ష్మి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. రక్తపోటు మధుమేహం తదితర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరంలో పలువురి రోగులకు ఉచిత వైద్యం నిర్వహించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుపాకుల పవన్ కుమార్ రెడ్డి, మోపిరి జయభరత్ రెడ్డి, కాంట్రాక్టర్ శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో స్థానికులు శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పట్టణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాల గురించి అవగాహన సమావేశం

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు సర్కిల్ పరిధిలోని శక్తి టీమ్ పుల్లంపేట మండలం ఉడుముల వారి పల్లి, ప్రకాష్ నగర్ లలో గ్రామస్తులు మరియు మహిళలతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, బాల్య వివాహాల నిషేధం, చైన్ స్నాచింగ్ ఘటనలు, సైబర్ నేరాల నుండి రక్షణ చర్యలు, గంజాయి గురించి, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించి శక్తి టీమ్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.



# వేప చెట్లకు సోకిన బ్యాక్టీరియా!

### - ఎండిపోతున్న వేప వృక్షాలు! - తిరిగి చిగురిస్తాయంటున్న వ్యవసాయ నిపుణులు



వీరబల్లి మేజర్ న్యూస్:- ప్రధానరహదారులకు వెంట రెండువైపులా, మైదానాలలో, గృహం ముందు పచ్చగా కనిపించే వేప చెట్లు ఉన్నట్టుండి ఎండిపోతున్నాయి అంతుచిక్కని బ్యాక్టీరియాతో జీవంలేని వాటిలా కనిపిస్తున్నాయి. ఉన్నట్టుండి ఆకులు, రెమ్మలు, కొమ్మలు ఎండి చెట్లు మోడు బారిపోతున్నాయి చిగురాకుల నుంచి బ్యాక్టీరియా ప్రారంభమై చెట్ల మొదలు వరకు చేరుతోంది. ఔషధ మొక్కకు సోకిన తెగులుతో ప్రకృతి, పర్యావరణ వేత్తలు ఆందోళన చెందుతున్నారంటే అతిశయోక్తి కాదేమో సర్వరోగాలకు దివ్య ఔషధమైన వేపచెట్లు ఆయుర్వేద సంప్రదాయం నుంచి ఆధునిక సైన్స్ వరకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్న చెట్లనే చెప్పాలి. ఔషధగనిగా భావించే వేప చెట్టు ఎండిపోవడంపై సర్వత్రా ఆందోళన చెందుతున్నారు వేప చెట్లు ఎండిపోవడానికి డై బ్యాక్ తెగులు కారణమని వ్యవసాయ నిపుణులు వెల్లడిస్తున్నారు టీ మస్కిటో బగ్ అనే కీటకం వేప చెట్లు ఎండిపోవడానికి ప్రధాన కారణంగా గుర్తించారు శిలీంధ్రాలు ద్వితీయ సంక్రమణ ద్వారా తెగులు సోకుతుందని నిర్ధారించారు. టీ మస్కిటో బగ్ అనే కీటకం చెట్టు లేత కణజాలాల్లో రసాన్ని పీల్చి చెట్టుకు గాయం చేస్తుంది ఆ గాయాల గుండా పాతోజన్ లోపలకు చేరి చెట్లకు తెగులు సంక్రమిస్తుంది దీంతో క్రమంగా చెట్ల లేత ఆకులు, ముదురు ఆకులు రెమ్మలు కొమ్మలు ఎండిపోయి చెట్లు మోడు బారి జీవం లేకుండా కనిపిస్తున్నాయి. డై బ్యాక్ వ్యాధిని 1980లో మొదట ఉత్తరాఖండ్ లో వృక్షశాస్త్ర నిపుణులు కనుగొన్నారు. ఉత్తరాఖండ్ నుంచి కర్ణాటక, రాయలసీమ నుంచి తెలంగాణకు ఈ తెగులు వ్యాపించినట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

**వైద్య రంగంలో వేప చెట్టు ఉపయోగాలు..**

ప్రకృతి మనకు అందించిన గొప్ప వరాలలో వేప చెట్టు ఒకటని చెప్పాలి వేప చెట్టులో ప్రతిభాగం ఆకులు, పువ్వులు బెరడు, కాయలు ఇలా ప్రతిభాగం ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి ఆయుర్వేదంలో వేప ఆకులను ఉపయోగిస్తారు నేటి ఆధునిక కాలంలో కూడా వేపాకులు ప్రాముఖ్యత ఎంత మాత్రం తగ్గలేదు చర్మ సంబంధిత రోగాల నుంచి జీర్ణ సంబంధిత రోగాల వరకు అనేక రోగాలను వేప నయం చేస్తుంది మధుమేహ వ్యాధి నియంత్రణ, చర్మ సౌందర్యం, రక్తశుద్ధిలో వేపాకులు ఉపయోగ పడతాయి వేపపుల్లతో పళ్లు తోముకోవడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. ప్రాచీన కాలం నుంచి వేప చెట్టుకు ప్రత్యేక స్థానం ఉంది. వేప చెట్టులో ఒక్కో భాగం ఒక్కో విశిష్టతను కలిగి ఉంటుంది వేప పిండి, వేపనూనె, కషాయం, పంటలు చీడపీడ నివారణలో ఉపయోగిస్తారు. పెసరు, మినుము, బియ్యంలలో పురుగు చేరకుండా ఉండేందుకు ఎండిన వేపాడులను వాటిలో ఉంచి నిల్వ చేస్తారు సేంద్రీయ వ్యవసాయంలో వేప ఉత్పత్తులను విరివిగా వాడుతున్నారు... ఈ బ్యాక్టీరియా ఇలాగే కొనసాగితే రానున్న కాలంలో వేప చెట్లు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది..

## అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ మైదుకూరు నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక

కడప మేజర్ న్యూస్ : మైదుకూరు నియోజకవర్గంలోని స్థానిక ప్రభుత్వ బాలుర వసతి గృహ కాలేజీ హాస్టల్ నందు నూతన కమిటీ ఎన్నిక చేసినట్లు అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఓబయ్య తెలిపారు సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ పనిచేస్తుందని విద్యార్థుల సమస్యల కోసం ముందుండి పోరాడుతుందని ఈ కార్యక్రమం విద్యార్థి సంఘాల ఐక్యత, సామాజిక న్యాయం, సమానత్వం లక్ష్యాలతో ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రస్తుత విద్యా వ్యవస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడంలో ఏ ఎస్ వై ఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అలాగే, పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నది. ఏఎస్వైఎఫ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన చూపిన మార్గంలో నడుస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ విద్యార్థుల హక్కుల సాధన కోసం కట్టుబడి పనిచేస్తామని వెల్లడించారు. మైదుకూరు నూతన కమిటీ , అధ్యక్షుడు ఎస్. తనీష్, ప్రధాన కార్యదర్శి టి. లోకేష్, ఉపాధ్యక్షులు ఎన్ .దస్తగిరి , కార్యదర్శులు



పి. శ్రీహరి, కార్యవర్గ సభ్యులు: సుమంత్ ఇంకా కొంతమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించిన తరువాత, విద్యార్థుల సమస్యలను గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులలో చైతన్యం కల్పించడం, సామాజిక అవగాహన పెంపొందించడం, విద్యా రంగంలో సంస్కరణల కోసం ఉద్యమాలు చేపట్టడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో పలువురు విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఏ ఎస్ వై ఎఫ్ ఒక శక్తివంతమైన విద్యార్థి సంఘంగా ఎదిగి, భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో మరింత బలంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే, వైస్ ఎంపీపీ

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, వైస్ ఎంపీపీ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి ధ్వజారెడ్డి రాఘవ రాజు పురం నందు స్థానిక ఎన్ ఆర్ ఐ నాయకులు సయ్యద్ మహ్మద్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందుకు రైల్వే కోడూరు మండల ముస్లిం మైనార్టీ సోదరులు హాజరయ్యారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసం సయ్యద్ మహ్మద్ ఆధ్వర్యంలో ఆనవాయితీగా గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం, మైనారిటీ సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు విషయంపై మార్చి 18వ తారీఖున బుధవారం నాడు కోడూరు మండలంలోని రాఘవ రాజు పురం మసీదు నందు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల ముస్లిం



సోదరులు సయ్యద్ అహ్మద్, మన్సూర్ అధిల్ షాజహాన్ మహమ్మద్ షా నవాజ్ అహ్మెమద్ స్సార్ సిపి నాయకులు దొంతి రెడ్డి రాజారెడ్డి తో పాటు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో హోమాలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు విశేషముగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, రుద్ర హోమాలు, సాయంత్రం స్వామీ అమ్మవార్ల ఆర్జిత కల్యాణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమములు ఆలయ ఈ.ఓ. కే.వీ.రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా కార్యక్రమాలు ఘనంగా పూర్తి చేశారు.

## సేవా దృక్పథం అలవర్చుకోవాలి




పులివెందుల మేజర్ న్యూస్: ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ పులివెందుల అధ్యక్షుడు జయరాం రెడ్డి జిల్లా సేఫ్టీ యూనియన్ డ్రైవర్ అసోసియేషన్ నూరు మహమ్మద్ లు అన్నారు. ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామానికి చెందిన డ్రైవర్ రాజేష్ అనారోగ్యం కారణంగా మృతి చెందారు వారి కుటుంబానికి ఆర్థిక పరిస్థితి సరిగా లేనందువల్ల సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ తరపున పదివేల రూపాయలు రెండు నెలలకు సరిపడి నిత్యవసర సరుకులు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ లో సభ్యత్వం ఉన్నవారికి ఎల్లప్పుడూ యూనియన్ అండగా ఉంటుందన్నారు. అలాగే సమాజంలో మనిషికి మనిషికి సహాయపడినప్పుడే జీవితం సార్థకమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు రాజేష్ గురువు రెడ్డి రవిశంకర్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

## వైభవంగా మాస శివరాత్రి వేడుకలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని ప్రధాన శివాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని



దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణ మంతా శివనామ స్మరణతో మారుమోగింది. స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక రుద్రాభిషేక కార్యక్రమాలు కనులపండువగా సాగగా, భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు.

### హనుమత్ లింగేశ్వరాలయంలో విశేష పూజలు

మరోవైపు, హనుమత్ లింగేశ్వర స్వామి ఆలయంలో కూడా మాస శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి శాస్త్రోక్తంగా రుద్రాభిషేకాలు జరిగాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీధర్ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# రాష్ట్ర సర్వతోముకాభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ బాటలు

### – వైకాపా నాయకులు తీరు మార్చుకోకపోతే పతనం తప్పదు

### – జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ రాందాస్ చౌదరి వెల్లడి

మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్రం సర్వతోముఖాభిద్ధి చెందాలంటే మరో 15 సంవత్సరాలు సుస్థిర ప్రభుత్వం ఉండాలనే డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మాటలు వక్రీకరించి మాట్లాడటం మీ వయసుకు తగదని మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జనసేన పార్టీ రాయలసీమకో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి హితవు పలికారు. బుధవారం ఖమ్మ వీధిలో గల జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాందాస్ చౌదరి మాట్లాడుతూ పుంగనూరు పారిశ్రామిక వేత్త, బిసివై పార్టీ అధినేతపై దాడులు చేస్తే తగినంత మద్దతు ఇచ్చింది మరచిపోయాడన్నారు.సొంత పార్టీ పెట్టిన రామచంద్ర యాదవ్ ఎన్నికలలో పోటీ చేయడానికి గత ఎన్నికల సమయంలో సన్నద్ధం కాలేదని చెప్పాడని,మరి 2019 ఎన్నికలలో 10 రోజుల ముందే టికెట్ తీసుకుని పోటీ చేయలేదా అని ప్రశ్నించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సొంత నియోజకవర్గం పుంగనూరులో ఎన్ని ఎంపీటీసీలు,ఎన్ని జడ్పిటిసిలు గెలవబోతున్నారో తెలుసుకోవాలన్నారు. రామచంద్ర యాదవ్ అంటే అభిమానం గౌరవం ఉండేదని,ఆయన జనసేన పార్టీ కుటుంబ సభ్యుడని,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీ ఇంటి



మీద దాడి చేసి విధ్వంసం సృష్టిస్తే జిల్లాలో ఉన్న జనసేన పార్టీ నాయకులు అందరూ కూడా పరామర్శించి సానుభూతి చూపించి పత్రికా ముఖంగా పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి చేసిన దారుణాన్ని ఖండించామని అటువంటి నువ్వు పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేస్తా ఉంటే మేము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.వైసిపి ప్రభుత్వంలో ఇసుక,మట్టి దోపిడీ చేసి ప్రజలను నానా ఇబ్బందులు పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజ శ్రేయస్సు కోసం పని చేస్తోం దని వివరించారు. అనంతరం మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి,ప్రజల శ్రేయస్సు కోసం జనసేన పార్టీ అధ్యక్షులు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఆయన ఎదుగుదల ఓర్వలేకనే విమర్శలు, దేశం అంతటా ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక స్థానం ఉందన్నారు,రాష్ట్రాభివృద్ధికి పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మదనపల్లె ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ స్పష్టం చేశారు.మదనపల్లె నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ గంగారపు రామదాస్ చౌదరి గారి ఆద్వర్యంలో సభ్యత్వాలు 8వేలు దాటాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో సోమల ఏఎంసి చైర్మన్ శ్రీనివాసులు నాయుడు,మదనపల్లి రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు,మదనపల్లి టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్ బాబు,టౌన్ ఉపాధ్యక్షులు పురం నగేష్,రూరల్ ఉపాధ్యక్షులు సువరపు చంద్రశేఖర్, కుమార్,టౌన్ సెక్రటరీలు నాగవేణి, పద్మావతి, జనార్ధన్,కార్తీక్,పురం వేణు,పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం పక్కనే చెత్తకుండీలా మారిన అధికారులకు కనిపించడం లేదా..? సిపిఎం



కలసపాడు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం( మండల ప్రధాన కార్యదర్శి కారు లాజరస్ మాట్లాడుతూ కలసపాడు మండలంలోని పాత గ్రామ సచివాలయం వద్ద చాలా సంవత్సరాల నుండి చుట్టుపక్కల ప్రాంతాల వారు వ్యర్థాలను తెచ్చి వేయడం వలన ఇక్కడ దుర్వాసన వస్తు నిత్యము కూడా గ్రంథాలయానికి వచ్చేటటువంటి విద్యార్థిని విద్యార్థులందరికీ మరియు పెద్దలకు సామాజికమైనటువంటి బాధ్యత కలిగిన వ్యక్తులకు దుర్వాసన ద్వారా ఇబ్బంది కలుగుచున్నది. ఈ ప్రాంతమంతా కూడా చెట్లతో కూడుకొని ఉంది .చాలామంది ఈ వ్యర్థాలను తేవడం వలన ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో వాళ్లకు కూడా దుర్వాసన వస్తు చాలా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వెంటనే దీని మీద చర్యలు తీసుకుని ఈ వ్యర్థాలను తొలగించి గ్రంథాలయాన్ని కూడా సరైనటువంటి దారి చూపించాలని, వెంటనే ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల ప్రధాన కార్యదర్శి కారు లాజరస్ మండల అధ్యక్షుడు కారు ఎజ్రా ఉప అధ్యక్షులు గుడిమ సుదర్శన్ కారు నతానియేలు బాబు ,మండల నాయకులు పెద్దిటి ఏసురత్నం,, మండల అవాజ్ కమిటీ అధ్యక్షుడు షేక్ చిన్న నాగూర్ వలి ,షేక్ హుస్సేన్ పీరా పాల్గొన్నారు.

## రాయితీపై పండు ఈగ బట్టలు, ఎరువులు పంపిణీ



**రాజంపేట,మేజర్ న్యూస్ :** ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు చేతుల మీదుగా, పండు ఈగ బుట్టలు, సూక్ష్మ పోషక ఎరువులు , పండ్ల కవర్లు, రైతులకు రాయితీ మీద అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం పండ్లతోటల రైతులకు సబ్సిడీ మీద పండ్ల కవర్లు, పండు ఈగ బుట్టలు, సూక్ష్మ పోషక ఎరువులు అందజేసి తద్వారా రాయలసీమను ఉద్యాన హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని నియోజకవర్గ పండ్ల రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. మామిడి రైతులకు మరియు అరటి రైతులకు ఒక రైతుకు 20 పండు ఈగ బుట్టలు, 5 కిలోల సూక్ష్మ పోషక ఎరువులు అందజేస్తామని ఉద్యాన అధికారి సునీల్ తెలిపారు. మొత్తం ధర 2100 కాగా రైతు 600 రూపాయలు చెల్లించాలని తెలిపారు. అలాగే పండ్ల కవర్లు ఒకటి రెండు రూపాయలు కాగా ఒక రూపాయి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని ఒక రైతుకు 30 వేల వరకు సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుబ్బనర్సయ్య , పిఏసి చైర్మన్ మణి , మండల ప్రెసిడెంట్ రవి నాయుడు , రైతులు ,హార్టికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఇతర వివరాలకు దగ్గర్లోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

## ఉగాది రోజు అమ్మవారి శాలలో పంచాంగ శ్రవణం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఉగాది రోజు అమ్మవారి శాలలో పంచాంగ శ్రవణం ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్ రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభ సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి దేవస్థానం (అమ్మవారిశాల)లో గురువారం సాయంత్రం 5 గంటలకు జ్యోతిర్వాస్తు విద్వాన్ దైవజ్ఞ నిట్టల ఫణి భాస్కర్ శర్మచే పంచాంగ శ్రవణం



నిర్వహిస్తామని వివరించారు. కావున భక్తాదులందరు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు.

## ఆదిత్య కళాశాల సౌజన్యంతో సిమెంట్ బెంచ్ ఏర్పాటు




బి.కొత్తకోట,మేజర్ న్యూస్: పట్టణంలోని రంగసముద్రం రోడ్డులో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల వారి సౌజన్యంతో పట్టణంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సిమెంట్ బెంచ్ ఏర్పాటు చేశారు. రోగులు,వారి సహాయకులు కూర్చోవడానికి ఇబ్బందులు పడుతుంటే 108 సిబ్బంది ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాదుకి చరవాణి ద్వారా సమాచారం అందించారు.ఆయన వెంటనే స్పందించి ఆస్పత్రి ప్రాంగణంలో సిమెంట్ బెంచ్ ఏర్పాటు చేయించారు.దీంతో 108 సిబ్బంది,ఆసుపత్రి హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా అడిగిన వెంటనే సిమెంట్ బెంచ్ ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమకున్న దాంట్లో ఎంతో కొంత సమాజ సేవకు వినియోగించాలని ఆయన సూచించారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన



చిట్వేలి మేజర్ న్యూస్ : రైతులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో రైతు భరోసా నేరుగా రైతుల అకౌంట్లో 6000, అందించిన కూటమి ప్రభుత్వానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా రైతు భరోసా పై ఇంటింటికి తిరుగుతూ ప్రతి రైతుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నేరుగా అకౌంట్లో రైతు భరోసా అందించడం పట్ల రైతన్న మీకోసం పేరుతో గడప గడప తిరగడం ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అనంతయ్య యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు బాలు రామాంజనేయులు, మండల వ్యవసాయ అధికారి సుధాకర్, గిరిబాబు, మద్దిన చంద్రమోహన్ నాయుడు, హరిబాబు, కాటూరి నరసింహులు, సుబ్బరామయ్య, రంగయ్య, శంకరయ్య, బుంగటావుల నాగార్జున, బొంతల సాయికిరణ్, ఓబయ్య, రైతులు పాల్గొన్నారు.

## సత్తెమ్మ తల్లి ఆలయంలో నిత్యార్చన కార్యక్రమాలు

**– ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి**



కలికిరి మేజర్ న్యూస్ :గండబోయినపల్లి శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయం -- భక్తులకు శుభ అవకాశం కల్పిస్తున్నట్లు అందులో భాగంగా అమ్మవారికి నిత్యార్చన కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.వాల్మీకిపురం మండలం, గండబోయినపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయంలో నిత్యార్చనలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ పవిత్ర సేవలో పాల్గొనడానికి ఆలయ కమిటీ భక్తులందరినీ ఆహ్వానిస్తోంది. భక్తులు తమ కుటుంబ సభ్యుల పేర్లతో నిత్యార్చనలు చేయించుకోవచ్చు.

### నిత్యార్చన వివరాలు:విరాళం: ?1116 మాత్రమే

గోత్రనామాలు, కుటుంబ సభ్యుల పేర్లు అందజేయాలి.ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, సంకల్పంతో నిర్వహణ ప్రత్యేకంగా గమనించండి:

మీరు ఆలయానికి ప్రత్యక్షంగా రావాల్సిన అవసరం లేదు. మీరు ఎక్కడ ఉన్నా, మీ గోత్రనామాలతో సంకల్పం చేసి నిత్యార్చనలు నిర్వహించబడతాయి. అమ్మవారి కృప, ఆశీస్సులు మీ కుటుంబానికి అందుతాయి. డిజిటల్ సౌకర్యం:భక్తుల సౌకర్యార్థం ఫోన్ పే ద్వారా కూడా విరాళాలు చెల్లించే విధానం అందుబాటులో ఉంది.సంప్రదించవలసిన వారు:

పులి సత్యనారాయణ రెడ్డి -- 9966465949, ప్రభాకర్ రెడ్డి -- 9290112321 చంద్రహాసిని -- 9705851111 మీ కుటుంబ శ్రేయస్సు కోసం, శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులు పొందడానికి ఈ పవిత్ర అవకాశాన్ని వినియోగించుకోండి. భక్తితో పాల్గొనండి -- శుభఫలితాలు పొందండి. అని భక్తులకు పిలుపునిచ్చారు.

# ఘనంగా రంజాన్ కిట్లు, చీరల పంపిణీ

**– 15 రకాల నిత్యవసరాలు, చీరలతో ముస్లింలకు రంజాన్ కానుక**

నందలూరు మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ మాసం వేళ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మౌలా మరియు పఠాన్ మెహర్ ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం పలు గ్రామాల్లో నిరుపేద ముస్లిం కుటుంబాలకు 'రంజాన్ తోఫా' కానుకలను పంపిణీ చేశారు. ఆడపూరు, మల్రిపల్లి, ఉస్మాన్ నగర్, ఈడిపాలెం, మరియు మందపల్లి గ్రామాల్లోని నిరుపేదలను గుర్తించి, పండుగ పూట వారికి అండగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

### సరుకులు , చీరల పంపిణీ

ఈ సందర్భంగా లబ్ధిదారులకు సుమారు 15 రకాల నిత్యవసర వస్తువులతో కూడిన రంజాన్ కిట్‌ను అందజేశారు. పండుగకు అవసరమైన సరుకులతో పాటు, నిరుపేద మహిళలకు చీరలను కూడా పంపిణీ చేశారు. కేవలం ఒక వేదిక వద్దే కాకుండా, అర్హులైన వారు ఎక్కడ ఉన్నారో తెలుసుకుని వారి ఇంటి వద్దకే వెళ్లి ఈ తోఫాను అందజేయడం విశేషం.

### ముఖ్య అతిథుల ప్రసంగం

ఈ సందర్భంగా షేక్ మౌలా మరియు పఠాన్ మెహర్ ఖాన్ మాట్లాడుతూ.. "రంజాన్ మాసం అంటేనే దానధర్మాలకు ప్రతీక.



సమాజంలో వెనుకబడిన, నిరుపేద ముస్లిం సోదరుల ముఖంలో చిరునవ్వు చూడడమే మా ప్రధాన ఉద్దేశ్యం. నిరుపేదలు కూడా ఆనందంగా పండుగ జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించాము," అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని, ప్రతి ఒక్కరూ శక్తి మేరకు ఇతరులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉన్న నిరుపేదల సమాచారాన్ని సేకరించి, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలకు చట్టాలపై అవగాహన ఉండాలి

**– చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్**

చిట్వేలి, మేజర్ న్యూస్; ప్రజలకు చట్టాలపై అవగాహన అవసరమని పల్లెల్లో పచ్చదనం పెంపొందించుకునేందుకు అహల్లాదకరమైన వాతావరణం ఉండాలని మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. మంగళవారం, చిట్వేలి మండల పరిధిలోని ఎం రాచపల్లి, గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత బాల్యవివాహాలు వంటిపై 100, 112, సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. వాటికి కాల్ నేరుగా చేయవచ్చని తెలియచేశారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించడం వలన ప్రాణాపాయం నుండి రక్షణగా ఉంటుందన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. గ్రామంలో ప్రజలతో మమేకమై సమావేశంలో ఆయన మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలు వంటి



విషయాలు గ్రామంలో ఏమైనా మీ దృష్టికి వస్తే పోలీసులకు నేరుగా ఫోన్ చేసి తెలపాలని తెలియజేశారు. పేకాట, జూదం, ఎర్రచందనం అక్రమ రవాణా, వంటివి మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరుకు చేరుకున్న డివైఎఫ్ఐ జన చైతన్య జీపు జాతా

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు అరికట్టాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న జన చైతన్య జీవుజాత బద్వేలలో మంగళవారం ఉదయం ప్రారంభమై సాయంత్రం ప్రొద్దుటూరుకు చేరుతుందని రాజీవ్ సర్కిల్ నందు సభ నిర్వహించడం జరిగిందని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సున్నా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న ప్రొద్దుటూరు 3 టౌన్ సిఐ రామాంజనేయుడు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరణాల శివకుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి వాటిని అరికట్టడంలో బాధ్యతాయుత పౌరులుగా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ద దీనివలన కుటుంబాలు జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. వీరిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందరం కలిసి ఈ డ్రగ్స్ గంజాయి వంటి మహమ్మారిని తరిమికూడదామని ప్రతిజ్ఞ పునారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు విజయ్ సిఐటియు నాయకులు సాల్మన్ చంటి డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు మేరీ కుమార్ నాయకులు రమేష్ శీను చిన్న రవితేజ చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.




## భక్తి శ్రద్ధలతో దుర్గమ్మకు అభిషేకాలు

**– ఆలయ వ్యవస్థాపకుడు రవికుమార్ రెడ్డి**

వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక సాయినగర్ లో వెలసిన శ్రీదుర్గాదేవికీ భక్తీ శ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం విగ్రహా ప్రతిష్ట అనంతరం మండల పూజల్లో భాగంగా ఆలయ అర్చకుడు ఇందీవర శ్యామ్ నేతృత్వంలో వేద మంత్రోచ్చరణతో దుర్గమ్మకు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, ధూపదీప నైవేద్యం, మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అలాగే దుర్గమ్మను అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులు తమవంతు సహకారంతో అభిషేకాలకు ఉభయ దారులుగా వ్యవహారిస్తూ భక్తీని చాటుకున్నారు.

